
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ తెలుగు రాష్ట్రాలలో వెలువడుతున్న తొలి తెలంగాణ దినపత్రిక

APTEL/2011/39851

# సామాజిక తెలంగాణ

జాతీయ దినపత్రిక    epaper.samajikatelangana.in



Published from Hyderabad | సంపుటి: 14 | సంచిక: 296 | మంగళవారం 23-06-2026 | ఎడిటర్: పి.వెంకటరమణ పేజీలు: 12 | వెల రూ. 5/-

## సింధుజలాలపై అవసరమైతే యుద్ధం



- భారత్‌తో తాడోపేడో తేల్చుకునేందుకు సిద్ధం
- నీటి హక్కుల కోసం ఏ స్థాయికైనా వెళ్తామని ప్రకటన
- పాక్ రక్షణ మంత్రి ఖవాజా ప్రేలాపనలు

ఇస్లామాబాద్,జూన్ 22(సామాజిక తెలంగాణ)
సింధు జలాల కోసం అవసరమైతే భారత్‌తో యుద్ధం చేస్తామని పాక్ ప్రగల్భాలు పలికింది. సింధు జలాల ఒప్పందం విషయంలో వెనక్కి తగ్గేది లేదని భారత్ స్పష్టం చేసిన నేపథ్యంలో, పాకిస్థాన్ రక్షణమంత్రి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. -మిగతా 2 లో

# వర్షాకాలంలో జర జాగ్రత్త

### ప్రజల భద్రతే ప్రాధాన్యం

- క్షేత్ర స్థాయిలో ఆర్ అండ్ బి అధికారులు ఉండాలి
- వరద ముప్పు ప్రాంతాల్లో పూర్తి అప్రమత్తత అవసరం
- అత్యవసర పరిస్థితుల కోసం యంత్రాలు, సామగ్రి సిద్ధం
- మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి జూన్ 22(సామాజిక తెలంగాణ)
రాష్ట్రంలో వర్షాకాలం సందర్భంగా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా రహదారి రవాణా వ్యవస్థను నిరంతరం కొనసాగించడంతో పాటు, వరదల వల్ల రహదారులు, వంతెనలు, కల్వర్టులు తదితర మౌలిక సదుపాయాలకు కలిగే నష్టాన్ని తగ్గించేందుకు సమీక్ష నిర్వహించి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు..రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ ప్రత్యేక స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ (ఎస్ఓపీ)ను విడుదల చేసినట్లు రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి తెలిపారు. ఇది వరకే తాను సమీక్షించిన అంశాల మేరకు ఆర్అండ్బీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా అన్ని స్థాయిల ఆర్ అండ్ బి అధికారులు పూర్తి అప్రమత్తతతో పనిచేయాలని మంత్రి సూచించారు.

-మిగతా 2 లో



## రాజోలి బండ డైవర్షన్ స్కీం నీటి వాటాలో రాజీ లేదు

- తెలంగాణ హక్కుల పరిరక్షణే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం
- నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

హైదరాబాద్ జూన్ 22(సామాజిక తెలంగాణ)
రాజోలిబండ డైవర్షన్ స్కీం (ఆర్‌డీఎస్) లో తెలంగాణకు కేటాయించిన నీటి వాటాపై రాజీ లేదని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్‌లోని బీఆర్.అంబేద్కర్ సచివాలయంలో రాజోలిబండ డైవర్షన్ స్కీం, తుంగభద్ర డ్యాం అంశాలపై అధికారులు, ఆర్‌డీఎస్ పరివాహక రైతులు, జల వనరుల నిపుణులతో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఆర్‌డీఎస్ హెడ్‌వర్క్స్ దుస్థితి, పొరుగు రాష్ట్రాల ద్వారా జరుగుతున్న అనధికార నీటి మళ్లింపులు, తుంగభద్ర జలాశయంలో -మిగతా 2 లో



## మమతకు ఊహించని షాక్..

- టీఎంసీ అధ్యక్ష పదవి దూరం
- కొత్త బాస్‌గా సీనియర్ ఎమ్మెల్యే అరూప్ రాయ్
- అభిషేక్ బెనర్జీపై వేటు: సెక్రటరీ పదవి నుంచి తొలగింపు
- రిటాబ్రతా బెనర్జీ నేతృత్వంలో తిరుగుబాటు
- మూడు దశాబ్దాల పట్టు కోల్పోయిన దీదీ


న్యూఢిల్లీ
పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వరసగా షాక్‌లు తగులుతున్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో పరాజయంతో మొదలు.. రెబెల్ ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపులతో సతమతమవుతున్న మమత ఈసారి ఏకంగా పార్టీ అధ్యక్షురాలి పదవిని కోల్పోయింది. రెబెల్ ఎమ్మెల్యే వర్గం ఆమెను టీఎంసీ అధినేత్రిగా తొలగించింది. మమత స్థానంలో టీఎంసీ నాయకుడిగా సీనియర్ ఎమ్మెల్యే అరూప్ రాయ్ ఎంపికయ్యాడు. అంతేకాదు పలువురు సన్నిహితులు సైతం మమతకు దూరమయ్యారు. -మిగతా 2 లో

## లక్నోలో భారీ అగ్నిప్రమాదం

### మంటల తీవ్రతకు 14 మంది విద్యార్థులు మృతి

- బిల్డింగ్ పైనుంచి దూకిన పలువురు విద్యార్థులు
- రంగంలోకి 8 ఫైర్ ఇంజన్లు.. ముమ్మర సహాయక చర్యలు
- స్పందించిన సీఎం యోగి.. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం
- ప్రధాని మోదీ తీవ్ర దిగ్భ్రాంతి.. మృతులకు సంతాపం
- మృతుల కుటుంబాలకు 2 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటన
- ఘటనపై సమగ్ర విచారణకు డీజీపీకి సీఎం ఆదేశం

లక్నో,
ఉత్తర్‌ప్రదేశ్ రాజధాని లఖ్‌నవూలో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. అలీగంజ్ జిల్లా పూర్నియా ప్రాంతంలో ఉన్న ఓ కోచింగ్ సెంటర్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో విద్యార్థులు భయాందోళనకు గురయ్యారు. ప్రమాదం జరిగిన సమయంలో కోచింగ్ సెంటర్‌లో పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఉన్నట్లు సమాచారం. మంటలు వేగంగా వ్యాపించడంతో భవనం మొత్తం దట్టమైన పొగతో నిండిపోయింది. దీంతో లోపల ఉన్న విద్యార్థులు ఊపిరాడక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో దాదాపు 14 మంది మృతి చెందినట్లు సమాచారం. ఈ భవనంలో కోచింగ్ సెంటర్‌తో పాటు పలు దుకాణాలు కూడా ఉన్నట్లు తెలుస్తోంది. ప్రమాద సమయంలో ఐదుగురు నుంచి -మిగతా 2 లో





## అమెరికాకు షాకిచ్చిన చైనా

- పది సైనిక కంపెనీలపై ఆంక్షలు
- సివిల్, మిలిటరీ వస్తువుల ఎగుమతిపై నిషేధం
- 46 అమెరికా సంస్థల కొనుగోళ్లకు బ్రేక్
- థర్డ్ పార్టీ బదిలీలపై చైనా ఆంక్షలు
- చైనా టెక్ కంపెనీలపై అమెరికా గురి
- ట్రంప్, జిన్‌పింగ్ చర్చల వృథా
- ఇరు దేశాల మధ్య ముదిరిన వాణిజ్య యుద్ధం

బీజింగ్, ,
అమెరికాకు చెందిన 10 సైనిక సంబంధిత కంపెనీలపై చైనా ఆంక్షలు విధించింది. ఆయా కంపెనీలకు పౌర-మిలిటరీ వినియోగ వస్తువుల ఎగుమతిని నిషేధిస్తున్నట్లు తెలిపింది. వీటిల్లో రేథియాన్, లాక్‌హీడ్ మార్టిన్ వంటి ప్రముఖ సంస్థలు ఉన్నాయి. అగ్రరాజ్యం ఇటీవల తమ రక్షణ రంగ కాంట్రాక్టుల్లో చైనా టెక్ కంపెనీలను నిషేధించిన నేపథ్యంలో బీజింగ్ ఈ చర్యలు చేపట్టింది. దీంతో పాటు అమెరికాకు చెందిన 46 కంపెనీల నుంచి ఉత్పత్తులు కొనుగోలు

-మిగతా 2 లో

### ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్ అభివృద్ధికి

# సహకరిస్తాం

### కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో సీఎం రేవంత్ భేటీ

- భూ సేకరణ, యుటిలిటీస్ బదలాయింపు తదితర అంశాలపై చర్చ
- ఎమ్ఆర్వో, హ్యాంగర్ సౌకర్యాలను పెద్దఎత్తున ఏర్పాటు చేయాలని వినతి
- 'గాంధీ సరోవర్ ప్రాజెక్టు' నిర్మాణానికి సహకరిస్తున్నందుకు ధన్యవాదాలు

కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీలో సోమవారం సమావేశమయ్యారు. ఈ భేటీలో ఇరువురు నేతలు పలు కీలక అంశాలపై చర్చించారు. గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు రక్షణ శాఖ భూములు బదలాయించినందుకు రాజ్‌నాథ్ సింగ్‌కు.. సీఎం కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తున్న ప్రాజెక్టుల్లో ఒకటైన ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్ అభివృద్ధికి సంబంధించి తమ ప్రభుత్వం భూ సేకరణ, యుటిలిటీస్ బదలాయింపు వంటి అంశాల్లో పూర్తి సహకారం అందిస్తామని కేంద్రమంత్రికి రేవంత్‌రెడ్డి తెలిపారు




2







## ఓట్, సీట్ చోరీలో బిజెపి నిమగ్నం

- సర్వే ప్రక్రియ ఓట్ల తొలగింపుకే ప్రాధాన్యం
- ఎన్నికలు ఎప్పుడు జరిగినా కాంగ్రెస్‌కు 100 సీట్లు ఖాయం: మహేష్ కుమార్ గౌడ్
- బీఆర్ఎస్ పదేళ్ల దోపిడీని ప్రజలు మర్చిపోలేదు
- కేటీఆర్ వ్యాఖ్యలపై టీపీసీసీ చీఫ్ ఆగ్రహం
- బూత్ లెవెల్ ఏజెంట్ల శిక్షణలో పాల్గొన్న మీనాక్షి నటరాజన్, మహేష్ కుమార్ గౌడ్

హనుమకొండ,జూన్ 22(సామాజిక తెలంగాణ)
సర్ పేరిట దేశంలో ప్రజాస్వామ్యంపై దాడి జరుగుతోందని.. గతంలో ఇలాంటి పరిస్థితి ఎప్పుడూ లేదని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. హనుమకొండలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ బూత్ లెవెల్ ఏజంట్ల శిక్షణా కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షుడు పాల్గొని ప్రసంగించారు. నాడు ఓటును జోడించే కార్యక్రమం జరిగితే.. నేడు ఓటును తొలగించే కార్యక్రమం జరుగుతోందని ఆరోపించారు. బెంగాల్‌లో ఓట్ చోరీ చేసి అడ్డదారిన బీజేపీ గెలిచిందని

-మిగతా 2 లో

## ఖతార్ గ్యాస్ ప్లాంట్‌లో పేలుడు..

- 12 మంది భారతీయులు మృతి



2



## బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ రాజీనామా

- లేబర్ పార్టీ ఒత్తిడితోనే పదవి నుంచి విముఖత
- పదేళ్లలో ఆరుగురు ప్రధానుల రాజీనామా
- ఎన్నికల వైఫల్యాలే కారణమన్న విశ్లేషకులు
- రాయబారి నియామక వివాదంపై పెరిగిన వ్యతిరేకత
- వలసల విధానం వల్లేనన్న డోనాల్డ్ ట్రంప్
- సొంత పార్టీ ఎంపీల ఒత్తిడికి లొంగిన స్టార్మర్

లండన్, జూన్ 22(సామాజిక తెలంగాణ)
బ్రిటన్‌లో మరోసారి రాజకీయ అస్థిరత నెలకొంది. ఆ దేశ ప్రధాని కీర్ స్టార్మర్ తన పదవికి రాజీనామా చేశారు. లేబర్ పార్టీ ఒత్తిడి వల్లే ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని పేర్కొన్నారు. పదవిలో ఉన్నంత కాలం విలువలకు కట్టుబడి పని చేసినట్లు తెలిపారు. తాజా పరిణామంతో బ్రిటన్‌లో దశాబ్ద కాలంలో తమ పదవులకు రాజీనామా చేసిన ప్రధానుల సంఖ్య ఆరుకి చేరింది. కీర్ స్టార్మర్ 2024లో -మిగతా 2 లో

# లక్నోలో భారీ అగ్నిప్రమాదం

మొదటి తరువాయి

ఏడుగురు విద్యార్థులు భవనం నుంచి దూకినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. వారిలో ఇద్దరికీ తీవ్ర గాయాలు కాగా, చికిత్స అందిస్తున్నారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఎనిమిద్గి ÷రిరజన్లతో ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, పలువురు విద్యార్థులు భవనంలో చిక్కుకుపోయి ఉండొచ్చనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అగ్నిప్రమాదంపై స్పందించిన ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సహాయక చర్యలను వేగవంతం చేయాలని, గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. ఘటనకు గల కారణాలపై అధికారులు దర్యాప్తు చేపట్టారు. ఘోర అగ్నిప్రమాద ఘటనపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అలాగే గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ విషాద ఘటన నేపథ్యంలో ప్రధానమంత్రి జాతీయ ఉపశమన నిధి నుంచి మృతుల కుటుంబాలకు రూ.2 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందజేయనున్నట్లు ప్రకటించారు. ప్రమాదంలో గాయపడిన ప్రతి ఒక్కరికీ రూ.50 వేల చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇవ్వనున్నట్లు వెల్లడించారు. అలీగంజ్ ప్రాంతంలోని ఓ కోచింగ్ సెంటర్‌లో జరిగిన ఈ అగ్నిప్రమాదం దేశవ్యాప్తంగా ఆందోళన కలిగించింది. ఈ ఘటనలో దాదాపు 14 మంది మృతి చెందినట్లు సమాచారం. లఖ్‌నవూ కోచింగ్ సెంటర్ అగ్నిప్రమాద స్థలాన్ని ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సందర్శించారు. అగ్నిప్రమాద ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో కొంతమంది చిన్నారులు ప్రాణాలు కోల్పోవడం ఎంతో బాధాకరమన్నారు. మృతి చెందిన వారి కుటుంబాలకు సంతాపం ప్రకటించారు. అలాగే బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఘటనపై పూర్తి వివరాలు సేకరించి నివేదిక అందించాలని రాష్ట్ర పోలీసు డైరెక్టర్ జనరల్ (డీజీపీ), అదనపు ప్రధాన కార్యదర్శి (హోం)లకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.

# అమెరికాకు షాకిచ్చిన చైనా

మొదటి తరువాయి

చేయకుండా తమ ప్రభుత్వ రంగ సంస్థలను నిరోధించనున్నట్లు చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. అంతే కాకుండా ఇతర దేశాలు చైనా నుంచి కొనుగోలు చేసిన వస్తువులను.. ఆంక్షలకు గురైన అమెరికా కంపెనీలకు బదిలీ చేయడాన్ని నిషేధిస్తున్నట్లు తెలిపింది. చైనా సైన్యంతో సంబంధాలు ఉన్నాయని ఆరోపిస్తూ.. అలీబాబా, బైడూ సహా పలు టెక్ కంపెనీలపై ఈ నెల ఆరంభంలో అమెరికా రక్షణ శాఖ నిషేధం విధించింది. ఇకపై ఆయా కంపెనీలు అగ్రరాజ్య సైనిక కాంట్రాక్టులను పొందలేవని తెలిపింది. ఈ ఏడాది మే నెలలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చైనాలో పర్యటించిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో భేటీ అయిన ట్రంప్.. ఇరు దేశాల మధ్య పరస్పర వాణిజ్య సహకారంపై అంగీకారానికి వచ్చారు. అయితే, నెల తిరక్కుండానే బీజింగ్ కంపెనీలపై అగ్రరాజ్యం ఆంక్షలు విధించడం గమనార్హం. దీంతో బీజింగ్ కూడా ప్రతిచర్యలు చేపట్టింది.

# బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ రాజీనామా

మొదటి తరువాయి

బ్రిటన్ ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. స్థానిక ఎన్నికల్లో లేబర్ పార్టీ పేలవమైన ప్రదర్శన మాత్రమే ఇవ్వడం, మేకర్‌ఫీల్డ్ పార్లమెంటరీ ఉపఎన్నికలో బర్న్‌హామ్ ఘన విజయం సాధించడంతో స్టార్మర్ నాయకత్వంపై ప్రశ్నలు వస్తున్నాయి. ఎప్‌స్టీన్ కుంభకోణంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న తన స్నేహితుడు పీటర్ మాండెల్సన్‌ను అమెరికాలో యూకే రాయబారిగా నియమించాలనే స్టార్మర్ నిర్ణయంపైనా తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ఈ పరిస్థితుల నేపథ్యంలో తాను ప్రధాని పదవి నుంచి వైదొలగాలని సహచర మంత్రులతోపాటు సొంత పార్టీ ఎంపీల నుంచి ఆయనపై ఒత్తిడి పెరిగింది. అయినప్పటికీ తాను పదవి నుంచి వైదొలిగే ప్రసక్తే లేదని వాదిస్తూ వచ్చిన స్టార్మర్.. తాజాగా రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించడం గమనార్హం. మరోవైపు, బ్రిటన్ ప్రధానిగా కీర్ స్టార్మర్ రాజీనామా చేస్తారని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ (ఆనీనిజీటె ÷ుసబీపూ) ఆదివారం సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. వలసలు, ఇంధన విధానాల్లో వైఫల్యాలే అందుకు కారణమని తన పోస్టులో ఆయన పేర్కొన్నారు.

# ఖతార్ గ్యాస్ ప్లాంట్‌లో పేలుడు..

-12 మంది భారతీయులు మృతి



దోహా

ఖతార్‌లోని ప్రముఖ రాస్ లఫాన్ లిక్విఫైడ్ నేచురల్ గ్యాస్(ఎల్ఎన్‌సీ) పరిశ్రమలో సంభవించిన భారీ పేలుడులో 13 మంది మృతిచెందగా, మరో 66 మంది గాయపడ్డారు. మృతుల్లో 12 మంది భారతీయులు ఉన్నట్లు తెలుస్తున్నది. ఇరాన్ జరిపిన క్షిపణి దాడి కారణంగా నిలిచిపోయిన కార్యకలాపాలను కార్మికులు పునరుద్ధరిస్తున్న సమయంలో ఈ పేలుడు చోటుచేసుకుంది. 'బర్జాన్' గ్యాస్ సరఫరా విభాగంలో ఈ ప్రమాదం జరిగిందని, ఇది ఒక సాంకేతిక ప్రమాదం అని అధికారులు తెలిపారు. ఈ ఘటనపై దోహాలోని భారత రాయబార కార్యాలయం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ ప్రమాదంలో పలువురు గాయపడగా, మరికొందరు అదృశ్యమయ్యారని పేర్కొన్నది. కాగా ఇండస్ట్రియల్ కాంప్లెక్స్‌కు 70 కిలోమీటర్ల దూరంలోని సెంట్రల్ దోహాలో ఈ పేలుడు ధాటికి కిటికీలు కంపించాయని, స్థానికులు భయాందోళనలకు గురయ్యారని సమాచారం. ఈ ప్రమాదం కారణంగా ఖతార్ ఎల్ఎన్‌సీ ఎగుమతి సామర్థ్యానికి ఎలాంటి ఆటంకం లేదని, పర్యావరణానికి ఎటువంటి హాని జరుగలేదని ఖతార్ ఇంధన మంత్రిత్వశాఖ తెలిపింది.

## 2047 నాటికి2.4 ట్రిలియన్ల

# ఆర్థిక వ్యవస్థగా ఏపీ

మొదటి తరువాయి

తృణమూల్ కాంగ్రెస్‌పై మమతా బెనర్జీ పట్టు కోల్పోయింది. 1998లో టీఎంసీని స్థాపించి మూడు దశాబ్దాలుగా పశ్చిమ బెంగాల్‌లో చక్రం తిప్పిన మమత.. అనూహ్యంగా పార్టీ చైర్ పర్సన్ పదవికి దూరమయ్యారు. రిటాబ్రతా బెనర్జీ నేతృత్వంలోని రెబెల్ ఎమ్మెల్యేలు మమతను తమ బాస్‌గా నిరాకరించారు. సీనియర్ ఎమ్మెల్యే అరూప్ రాయ్‌ని టీఎంసీ కొత్త నాయకుడిగా ఎన్నుకున్నారు. అంతేకాదు.. తమదే అసలైన తృణమూల్ కాంగ్రెస్ అని రిటాబత్రా వర్గం ప్రకటించింది. అంతటితో సరిపెట్టకుండా మమత మేనల్లుడు అభిషేక్ బెనర్జీని పార్టీ జాతీయ జనరల్ సెక్రటరీగా తప్పించారు.స్థానిక న్యూ టౌన్‌లోని హోట్‌లో పార్టీ కౌన్సిలర్లతో సమావేశమైన రిటాబత్రా బెనర్జీ.. పార్టీలో ఐదేళ్ల అనంతరం సంస్థాగత మార్పులు జరగలేదని, అందుకే రాజ్యాంగబద్ధంగా తాము జాతీయ నాయకత్వాన్ని నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మమతను తృణమూల్ కాంగ్రెస్ చైర్ పర్సన్‌గా తొలగిస్తూ.. హౌరా సెంట్రల్ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందిన అరూప్ రాయ్‌కు పగ్గాలు అప్పగించారు. అయితే.. మమత సన్నిహితులు కొందరు మాత్రం ఈ మొత్తం వ్యవహారాన్ని ఒక కామెడీ షోగా అభివర్ణించారు.

# ఓట్, సీట్ చోరీలో బిజెపి నిమగ్నం

మొదటి తరువాయి

దుయ్యబట్టారు. ఓట్లేకాదని.. మీనాక్షి నటరాజన్ రాజ్యసభ సీటును కూడా దొంగిలించారని విమర్శించారు. ఇక దేశంలో ప్రజాస్వామ్యం, రాజ్యాంగం ఎక్కడుందని ప్రశ్నించారు. ఓట్ల చోరీయే కాకుండా సీట్ల చోరీకి కూడా భాజపా పాల్పడుతోందని మహేశ్‌కుమార్ గౌడ్ విమర్శించారు. తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్‌ను కావాలనే తిరస్కరించారని ఆరోపించారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ఎస్ఐఆర్‌పై నిర్వహించిన బూత్ లెవల్ ఏజెంట్ల శిక్షణ కార్యక్రమంలో మీనాక్షి నటరాజన్‌తో కలిసి మహేశ్‌కుమార్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పాలనలో పదేళ్లపాటు దోపిడీ చేసి ఇప్పుడు కేటీఆర్ అసత్యాలు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ దోపిడీని ప్రజలు మరిచిపోయారనే భ్రమలో కేటీఆర్ ఉన్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి, సంక్షేమం జోడెద్దుల్లా ఉన్నాయన్నారు. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు ఎప్పుడు జరిగినా కాంగ్రెస్ పార్టీ వంద సీట్లు గెలవడం ఖాయమని మహేశ్ కుమార్‌గౌడ్ ధీమా వ్యక్తం చేశారు.
ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రి అమిత్ షా సొంత ఎజెండాతో ముందుకెళ్తున్నారని.. అందుకే వాస్తవాలు చెప్పేందుకు ఇక్కడికి వచ్చామని మహేశ్ తెలిపారు. కేటీఆర్ ఏ ముఖం పెట్టుకుని తిరుగుతున్నారని నిలదీశారు. పదేళ్లలో జరిగిన దోపిడీ, అవినీతి, అక్రమాలు మర్చిపోయారా అని ప్రశ్నించారు. ఆస్తుల కోసం చెల్లిని గెంటేసిన కేటీఆర్ ఇక ప్రజలకు ఏం న్యాయం చేస్తారన్నారు. మీనాక్షి నటరాజన్ రాజ్యసభ సీటు విషయంలో బీఆర్ఎస్ తీరు బీజేపీకి బలం చేకూర్చేలా ఉందని వ్యాఖ్యానించారు. పార్టీ కోసం కష్టపడిన వారిని గుర్తిస్తున్నామని.. కాస్త ఆలస్యం కావడంలో తమ తప్పిదం ఉందన్నారు. తప్పకుండా అందరికీ న్యాయం చేస్తామని స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల్లో 100 సీట్లు గెలుస్తామని మహేశ్ కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు.

# ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్ అభివృద్ధికి సహకరిస్తాం

మొదటి తరువాయి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి,

కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్‌తో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో సోమవారం సమావేశం అయ్యారు. ఈ భేటీలో ఇరువురు నేతలు పలు కీలక అంశాలపై చర్చించారు. గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు రక్షణ శాఖ భూములు బదలాయించినందుకు రాజ్నాథ్ సింగ్‌కు.. సీఎం కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తున్న ప్రాజెక్టుల్లో ఒకటిగా ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్ అభివృద్ధికి సంబంధించి తమ ప్రభుత్వం భూ సేకరణ, యుటిలిటీస్ బదలాయింపు వంటి అంశాల్లో పూర్తి సహకారం అందిస్తామని కేంద్రమంత్రికి రేవంత్ రెడ్డి తెలిపారు. దేశ సమగ్రత, రక్షణకు సంబంధించిన అంశం కావడంతో రాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్నివిధాలా సహాయ, సహకారాలు అందిస్తామని కేంద్రమంత్రికి సీఎం స్పష్టం చేశారు. . భారత వాయుసేన టెర్మినల్‌తో పాటు




ప్రయాణీకుల సౌకర్యార్థం నిర్మించనున్న పౌర విమానయాన శాఖకు చెందిన టెర్మినల్ బిల్డింగ్‌తో పాటు కార్గో, ఎమ్ఆర్వో, హ్యాంగర్ సౌకర్యాలను పెద్దఎత్తున ఏర్పాటు చేసేలా సహకరించాలని ముఖ్యమంత్రి కోరారు . ఇటీవల పశ్చిమాసియాలో చోటుచేసుకున్న పరిణామాల నేపథ్యంలో ప్రపంచ ప్రసిద్ధిగాంచిన ఎయిర్‌లైన్స్ తమ హ్యాంగర్లను ఏర్పాటు చేసుకోవడానికి అత్యంత అనుకూల సీఎం విజ్ఞప్తి చేశారు . తెలంగాణ రాష్ట్రంలోని మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర సమీపంలో డీఆర్డీవో, డీఆర్డీఎల్ ఎంచుకున్న ప్రదేశంలో వారికి సంబంధించిన కీలకమైన ప్రాజెక్టును త్వరగా మంజూరు చేయాలని కేంద్రమంత్రికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. అలాగే లంగర్ హౌస్ బాపూ ఘాట్ సమీపంలో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 'గాంధీ సరోవర్ ప్రాజెక్టు' నిర్మాణానికి అవసరమైన రక్షణ శాఖ భూములను బదలాయించినందుకు కేంద్ర మంత్రి రాజ్నాథ్ సింగ్‌కు సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర సమీపంలో డి ఆర్ డి ఓ / డి ఆర్ డి ఎల్ సంస్థలు ఎంచుకున్న స్థలంలో డిఫెన్స్ ఫెసిలిటీ (కీలక రక్షణ ప్రాజెక్టు) ఏర్పాటుకు సంబంధించిన అనుమతులు త్వరితగతిన మంజూరు చేయాలని రక్షణ మంత్రిని విజ్ఞప్తి చేశారు.

# సింధుజలాలపై అవసరమైతే యుద్ధం

మొదటి తరువాయి

భారత్ చర్యలు తమ నీటి సరఫరాకు ముప్పు కలిగిస్తున్నాయని, అవసరమైతే ఆ దేశంపై యుద్ధానికి వెళ్లేందుకు కూడా సిద్ధంగా ఉన్నామని పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ తాజాగా హెచ్చరించారు. పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం సింధు జలాల ఒప్పందం అమలును భారత్ నిలిపివేసిన సంగతి తెలిసిందే. ఉగ్రవాదానికి పూర్తిగా, విశ్వసనీయంగా అడ్డుకట్ట వేయకపోతే ఒప్పందాన్ని పునరుద్ధరించే ప్రసక్తే లేదని భారత్ తేల్చి చెప్పింది. కాగా, పాకిస్థాన్‌కు వచ్చే నీటి ప్రవాహాన్ని తగ్గించే లేదా అడ్డుకునే ప్రయత్నాలు జరిగితే అది జాతీయ భద్రతా సమస్యగా మారుతుందని ఆసిఫ్ అన్నారు. పాక్ ఆర్థిక వ్యవస్థ, కోట్లాది మంది ప్రజల జీవనాధారం సింధు నదీ వ్యవస్థపై ఆధారపడి ఉందని ఆసిఫ్ అన్నారు. ఈ నేపథ్యంలో నీటి హక్కులను కాపాడుకునేందుకు అన్ని మార్గాలనూ ఉపయోగిస్తామని, అవసరమైతే యుద్ధం వరకు వెళ్లడానికి కూడా వెనుకాడబోమని ఆసిఫ్ హెచ్చరించారు. సింధు జలాల ఒప్పందం 1960లో కుదిరింది. ఈ ఒప్పందం ప్రకారం సింధు నదీ వ్యవస్థలోని ఆరు నదులను భారత్, పాకిస్థాన్‌కు సమానంగా కేటాయించారు. ఒప్పందం ప్రకారం రావి, బియాస్, స్లటెజ్ నదులపై భారత్‌కు హక్కులుంటాయి. సింధు, జీలం, చీనాబ్ నదులపై పాకిస్థాన్‌కు హక్కులుంటాయి. అలాగే పాకిస్థాన్‌కు కేటాయించిన మూడు నదులపై కూడా భారత్‌కు కొన్ని పరిమిత హక్కులు ఉన్నాయి. పాక్‌కు కేటాయించిన నదులపై భారత్ జలవిద్యుత్ ప్రాజెక్టులు నిర్మించుకోవచ్చు. తాగునీరు, గృహ అవసరాలకు నీటిని వినియోగించుకోవచ్చు. అలాగే పరిమిత స్థాయిలో సాగునీటికి కూడా ఉపయోగించు కోవచ్చు. అయితే నదుల ప్రవాహాన్ని పూర్తిగా అడ్డుకునే హక్కు భారత్‌కు లేదు. ÷ూగా, ఇటీవలి ఉగ్రవాద ఘటనల తర్వాత భారత్ ఈ ఒప్పంద అమలును నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. ఉగ్రవాదానికి మద్దతు కొనసాగితే పాత విధానంలో ఒప్పందం కొనసాగదని భారత్ స్పష్టం చేసింది. ఇటీవలి కాలంలో చీనాబ్, జీలం నదులపై కొన్ని ప్రాజెక్టులు నిర్మిస్తోంది. ఈ నిర్మాణాలపై పాకిస్థాన్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తోంది.

# వర్షాకాలంలో జర జాగ్రత్త

మొదటి తరువాయి

జూన్ నుంచి అక్టోబర్ వరకు వర్షాకాలం ముగిసే వరకు సూపరింటెండింగ్ ఇంజినీర్ నుంచి అసిస్టెంట్ ఇంజినీర్ వరకు అన్ని స్థాయి అధికారుల క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు జేసీబీలు, ఎక్స్‌కవేటర్లు, టిప్పర్లు, డీ-వాటరింగ్ పంపులు, ఇసుక సంచులు, కంకర, తారు, ఆర్సీసీ సామగ్రి, హెచ్‌డీపీఈ పైపులు తదితర అవసరమైన పరికరాలు, సామగ్రిని ముందుగానే సిద్ధంగా ఉంచాలని సూచించారు. రాష్ట్రంలోని వరద ప్రభావిత ప్రాంతాలు, ముంపు ప్రమాదం ఉన్న రహదారులు, వంతెనలు, కల్వర్టులు, కట్టల బలహీన ప్రాంతాలను ముందుగానే గుర్తించి నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని మంత్రి ఆదేశించారు.



# రాజోలి బండ డైవర్షన్ స్కీం నీటి వాటాలో రాజీ లేదు

మొదటి తరువాయి

పూడిక పేరుకుపోవడం వల్ల నిల్వ సామర్థ్యం తగ్గిపోవడం వంటి అంశాలను రైతులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఆర్‌డీఎస్ వ్యవస్థలోని అనేక నిర్మాణాలు కాలపరిమితి దాటిపోయాయనీ, అత్యవసర పునరుద్ధరణ అవసరమని వారు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ ఆర్‌డీఎస్ ఆధునీకరణ పనులపై సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలనీ, కాలువ గట్టులను పటిష్టం చేసి కాలువల సామర్థ్యాన్ని పెంచే చర్యలు చేపట్టాలని సూచించారు. తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకం రెండో దశలో భాగంగా మల్లమ్మకుంట, జూలకల్, వల్లూరు జలాశయాల నిర్మాణానికి అవసరమైన భూసేకరణను ప్రాధాన్యతతో చేపట్టాలని మంత్రి ఆదేశించారు. ఈ జలాశయాల ద్వారా సుమారు 2.12 టీఎంసీల స్థూల నీటి నిల్వ సామర్థ్యం ఏర్పడుతుందని తెలిపారు. భూసేకరణ వల్ల ప్రభావితమయ్యే రైతులకు న్యాయమైన పరిహారం అందేలా చూడాలని రెవెన్యూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. తుంగభద్ర జలాలపై తెలంగాణకు ఉన్న న్యాయబద్ధమైన హక్కులను కాపాడుకుంటామని అన్నారు.
రాష్ట్ర ప్రయోజనాలను కాపాడేందుకు అవసరమైన సాంకేతిక, న్యాయ, పరిపాలనా చర్యలన్నింటినీ ప్రభుత్వం చేపడుతుందని తెలిపారు. తుంగభద్ర బోర్డులో తెలంగాణకు ప్రాతినిధ్యం వహిస్తున్న అధికారులు మరింత చురుకుగా వ్యవహరించాలని మంత్రి సూచించారు. జలాశయ నిర్వహణ, కాలువల ఆపరేషన్లు, మౌలిక వసతుల సంరక్షణ అంశాలను నిరంతరం పర్యవేక్షిస్తూ రాష్ట్ర ప్రయోజనాలను సమర్థంగా కాపాడాలని ఆదేశించారు. తెలంగాణ రైతుల ప్రయోజనాల పరిరక్షణే ప్రభుత్వానికి అత్యున్నత ప్రాధాన్యమని పునరుద్ఘాటించారు. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు, కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం కొనసాగిస్తూనే తెలంగాణ నీటి హక్కులను కాపాడుతామని స్పష్టం చేశారు. తెలంగాణ వాటా నీటిని పూర్తిస్థాయిలో వినియోగించుకునే దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తేల్చిచెప్పారు. రైతుల సాగునీటి అవసరాల పరిరక్షణలో ఎలాంటి రాజీ ఉండదన్నారు. తెలంగాణ రైతుల హక్కులు, సాగునీటి భద్రత కోసం ప్రభుత్వం అన్ని వేదికలపై పోరాడుతుందని మంత్రి పేర్కొన్నారు. సమీక్ష?లో శాసనసభ్యులు సంజీవ రెడ్డి, నీటిపారుదల శాఖా ప్రధాన కార్యదర్శి ఇ. శ్రీధర్, సంయుక్త కార్యదర్శి కే. శ్రీనివాస్ ఈఎన్‌సీ. రమేష్ బాబు, జలవనరుల నిపుణులు, ఉన్నతాధికారులు, ఆర్‌డీఎస్ ఆయకట్టు రైతులు పాల్గొన్నారు

# డబ్బింగ్ యార్డు తొలగించాలని ప్రజాభవన్ లో నేడు వినతిపత్రాన్ని సమర్పించిన పోరాటకమిటీ.

**జవహర్ నగర్ సామాజిక తెలంగాణ.**
జూలై-01 నుండి 20 వరకు పాదయాత్రాలు, మండలాల వారిగా రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించాలని జవహర్ నగర్ డంపింగ్ యార్డు ఎత్తివేత పోరాట కమిటీ చైర్మన్ షేక్ షావలి అధ్యక్షతన జరిగిన సమావేశంలో చేసిన తీర్మానాలు. జ్యోతిరావు పూలే తెలంగాణ ముఖ్యమంత్రి జ్యోతిరావు పూలే కార్యాలయం లో 2026, జూన్-23, మంగళవారం రోజున జవహర్ నగర్ రాంకి చెత్త డంపింగ్ యార్డును వెంటనే తొలగించాలని డిమాండ్ చేస్తూ డంపింగ్ యార్డు ఎత్తివేత పోరాట ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని సమర్పించడం జరుగుతుందని చైర్మన్ షేక్ షావలి పత్రిక ప్రకటనలో తెలియజేశారు. జూన్-22, సోమవారం రోజు జేఏసీ చైర్మన్, ఇఫ్టూ షేక్ షావలి అధ్యక్షతన కమిటీ కో-కన్వీనర్స్, సభ్యుల సమావేశం జరిగింది. కీసర సర్కిల్, జవహర్ నగర్ జీహెచ్ఎంసీ పరిధిలో గల ప్రజలకు మరియు చుట్టూ ఉన్న శామీర్ పేట, యాప్రాల్, కీసర, చీరాల, సాకేట్, రాంపల్లి, నాగరం, ఘట్ కేసర్ తదితర ప్రాంతాల్లో నివాసం ఉంటున్న ప్రజలకు డంపింగ్ యార్డు వలన ఎదురౌతున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాల్సిన అవసరాన్ని గుర్తించిందని అన్నారు. అందులో బాగంగా మంగళవారం రోజు 23 న ప్రజా భవన్ లో వినతి పత్రం సమర్పణ, ప్రభుత్వంపై మరింత ఒత్తిడిని పెంచెలా ప్రచార కార్యక్రమాల్లో బాగంగా జూలై-1 నుండి జవహర్ డంపింగ్ యార్డు చుట్టూ ఉన్న మండలాల్లో రౌండ్ టేబుల్ శమావేశాలు,



జూలై-10 నుండి 20 వరకు జవహర్ నగర్ జీహెచ్ఎంసీ లోని సుమారు 100 బస్తీలలో ప్రజలను చైతన్య పరిచే పాదయాత్రాలు నిర్వహించి, భవిష్యత్ ప్రజా పోరాట కార్యక్రమాల్లో బాగస్వాములను చేయడానికి పూనుకొందని అన్నారు. కమిటిలోని బాగస్వామ్య సంస్థలకు చెందిన నేతల సూచనల మేరకు కొద్ది మార్పు, చేర్పులతో సమావేశంలో ప్రవేశపెట్టిన పలు తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగిందని అన్నారు. ఈపై సమావేశంలో జవహర్ నగర్ డంపింగ్ యార్డు ఎత్తివేత పోరాటి కమిటిలోని మాజీ కార్పొరేట్ ప్రజా ప్రతినిధులు గొడుగు వేణు, సుబ్రమణ్యం, కమిటీ కోశాధికారి, ఐ.ఎఫ్.టి.యు. పి.శివబాబు, కమిటీ గౌరవ సలహదారులు ఆర్. నర్సింహ్మా గౌడ్, కవి, రచయిత ఎస్.కె.మీరా, కమిటి కో కన్వీనర్స్ బీఎస్పీ బిర్రు యాకస్వామి, సిపిఐ తోటపల్లి శంకర్, టియుసిఐ వీ.ప్రవీణ్, ఏ.ఐ.ఎఫ్.టి.యు. వై.మల్లేష్, సిఎంఎస్ జయక్క, పిఓడబ్ల్యూ(విముక్తి) పెర్క సునీత మరియు కమిటీ సభ్యులు పిడిఎం జి.చంద్రమౌళి, అరుణోదయ ఇనుప సురేష్, బి.ఎన్.ఆర్.కె.ఎస్. జీహెచ్ఎంసీ సూర వెంకటయ్య, పిఓడబ్ల్యూ జయసుధ, స్వరూప, లక్ష్మీ, భహుజన రక్షణ సమితి(బీఆర్ఎస్) మహ్మద్ జావేద్, ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ టి.కాలేషా, అబ్బూ, ఆమ్ ఆద్మీపార్టీ మోఇన్, సి.హెచ్. మాదవరెడ్డి, కవి మేడశీను, ఎన్జీవో సేవా సంస్థ రేణుక తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ సిబ్బందినందరినీ పర్మినెంట్ చేయాలి

**-2వ పిఆర్సిలో కనీస వేతనం రూ.26,000/-లుగా నిర్ణయించాలో మరణించిన కార్మికుల దహన సంస్కరాలకు రూ.30,000/లు ఇవ్వాలి**
**-రిటైర్మెంట్ బెనిఫిట్, హెల్త్ ఇన్సూరెన్స్ ఇవ్వాలి**
**-పాలడుగు సుధాకర్ ప్రధాన కార్యదర్శి తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ ఢ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు**




**సామాజిక తెలంగాణ పత్రిక( కీసర) 22**
ఈరోజు తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ మరియు హెల్ప్ ఏజ్ యూనియన్ ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ ఆఫీస్ వద్ద యూనియన్ జిల్లా కార్యదర్శి ఎన్ శ్రీనివాస్ అధ్యక్షతన ధర్నా నిర్వహించారు అనంతరం యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు సుధాకర్, సిఐటియు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు జె .చంద్రశేఖర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్పొరేషన్లు మరియు మున్సిపాలిటీలలో సుమారు 65 వేల మంది మున్సిపల్ ఉ ద్యోగులు, కార్మికులు పని చేస్తున్నారు. సంవత్సరాల తరబడి విధులు నిర్వహిస్తున్నా పర్మినెంట్, కనీస వేతనాలు అమలు కావడం లేదు. అర్హత కలిగిన వారికి ప్రమోషన్లు ఇవ్వడం లేదు. అనేక మున్సిపాల్టీలలో నెలల తరబడి వేతనాలు చెల్లించడం లేదు. కార్మికులకు ఎలాంటి రక్షణ సదుపాయాలు కల్పించకపోవడంతో పనిచేసే క్రమంలో ప్రమాదాలు జరిగి అనేక మంది మరణిస్తున్నారు. అటువంటి వారికి ప్రభుత్వం ఎలాంటి నష్టపరిహారం చెల్లించడం లేదు. దీంతో నిత్యం మురికి మళినాలలో పనిచేస్తున్న కార్మికులు అస్వస్థతకు గురైనా, రోగాల బారిన పడిన, ప్రమాదాలకు గురైన ఏలాంటి వైద్య సేవలు అందని పరిస్థితి ఎదురౌతుంది. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో మున్సిపాల్టీలలో ఉన్న ఈ సమస్యను పరిష్కరించి ప్రభుత్వ ఆసుపత్రులలో ఇఎస్ఐ వైద్య సేవలకు విభాగాన్ని కేటాయించి వైద్యాన్ని కార్మికులకు అందించాలి.రాష్ట్రంలో మున్సిపల్ ఉద్యోగులు, కార్మికులకు పిఆర్సిలలో నిర్ణయించిన మినిమమ్ బేసిక్-పేని కనీస వేతనంగా చెల్లిస్తున్న ఆనవాయితీ ఉంది. కానీ గత ప్రభుత్వం జీవో నెం. 60 ప్రకటించినప్పటికీ జీఓలో పేర్కొన్న కేటగిరీల వారీ



వేతనాలను మున్సిపల్ కార్మికులకు చెల్లించకపోవడంతో 11వ పిఆర్ సి నిర్ణయించిన మినిమమ్ బేసిక్ రూ.19,000/-లు, రూ.22,900/-లు, రూ.31,040/-లను కేటగిరీల వారి వేతనాలు మున్సిపల్ కార్మికులకు అమలు కాలేదు. కాంగ్రేస్ ప్రభుత్వం పారిశుద్ధ్య కార్మికులను పర్మినెంట్ చేసి కనీస వేతనాలు చెల్లిస్తామని ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని హామినిచ్చింది. 2సంవత్సరాలు కావస్తున్నా అమలుకు నోచుకోలేదు. 2వ పిఆర్సి లోనైన కనీస వేతనం రూ.26,000/లుగా నిర్ణయించి కేటగిరీల వారిగా అమలు చేయాలి. వివిధ ప్రభుత్వం శాఖలలోని వారికి అమలు చేస్తున్న విధంగా మున్సిపల్ కార్మికులందరికి డిఏ అమలు చేయాలి,
మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సిఐటియు అధ్యక్షుడు జే చంద్రశేఖర్ మాట్లాడుతూ మున్సిపల్ సిబ్బందికి 2005-2006 సంవత్సరాల నుండి పి.ఎఫ్, ఇఎస్ఐ అమలౌతున్నది. కార్మికుల వాటా, ప్రభుత్వ వాటాను కలిపి కార్మికుల ఖాతాలలో జమ చేస్తున్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మున్సిపాల్టీలలో కార్మికుల వేతనాల నుండి డబ్బులు కట్ చేస్తున్నప్పటికీ పి.ఎఫ్. ఇఎస్ఐ ఖాతాలలో జమ చేయడం లేదు. దీంతో కోట్ల రూపాయలకు బకాయిలు పెరిగిపోయాయి. తక్షణమే పి.ఎఫ్, ఇఎస్ఐ బకాయిల సమస్యను పరిష్కరించాలి. కార్మికుల వయస్సు పైబడిన, అనారోగ్యానికి గురైన, చనిపోయిన కార్మికుల స్థానంలో గతంలో అవకాశం కల్పించిన విధంగా మున్సిపల్ కార్మికుల స్థానంలో రీప్లేస్మెంట్ చేయాలి మున్సిపాల్టీలలో విలీనమైన పంచాయతీల కార్మికులకు గెజిట్ అయిన నాటినుండే మున్సిపాల్టీలలో అమలు చేస్తున్న వేతనాలు ఇవ్వాలి. దహన సంస్కరాల ఖర్చులకు రూ.30,000/లు చెల్లించాలి. ఐఎఫ్ఎంఐఎస్ ఆన్లైన్ పోర్టల్లో నమోదు కాని మున్సిపల్ కార్మికుల పేర్లను తక్షణమే నమోదు చేయాలి, ఉద్యోగ భద్రత కల్పించాలి, పని చేసిన కాలానికి వేతనాలు చెల్లించాలి అని డిమాండ్ చేశారుజిల్లా కార్యదర్శి ఎన్ శ్రీనివాస్ మాట్లాడుతూ నూతన పిఆర్సిలో కనీస వేతనం రూ.26,000/-లు నిర్ణయించాలని, మున్సిపల్ సిబ్బంది అందరినీ పర్మినెంట్ చేయాలని, కొత్త కార్మికులకు జీఓ ప్రకారం వేతనాల అమలు, తమరి పరిధిలోని సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు
కార్యక్రమంలో సిఐటియు సహాయ కార్యదర్శి ఉన్నికృష్ణన్ కె. జిల్లా మున్సిపల్ నాయకులు ఆరోగ్యం ముత్యాలు సుధాకర్ రవి ప్రశాంత్ సుగుణ, శ్రీను లడ్డు పేరు బిక్షపతి నవనీత తో పాటు మున్సిపల్ కార్మికులు ఉన్నారు

# టిక్కీ తెలంగాణ రాష్ట్ర లీగల్ కార్యదర్శిగా నియమితులైన గిరిజన బిడ్డ బాణావత్ మోతిలాల్ నాయక్

**హైదరాబాద్ సామాజిక తెలంగాణ న్యూస్ జూన్ 22**
బాలాపూర్ గుర్రం గూడా మంతన్ గౌరెల్లి గ్రామానికిచెందిన బాణావత్ మోతిలాల్ నాయక్ అడ్వకేట్ టీక్కి ట్రైబల్ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రియల్ తెలంగాణ రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శిగా నియమితులయ్యారు సంస్థ చైర్మన్ అధ్యక్షుడు ధరావత్ శ్రీనివాస్ నాయక్ నియామక



పత్రం అందజేసి సన్మానించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు గిరిజన యువత పారిశ్రామిక స్వయం ఉపాధిని ప్రోత్సహించడమే టీక్కి లక్ష్యమని శ్రీనివాస్ నాయక్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో గుర్రం గూడా బంజారా యూత్ కమిటీసభ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు

# ప్రైవేటు స్కూళ్లలో అధిక ఫీజులను నియంత్రించాలి

-ప్రెస్ రిలీజ్ 22/06/2026



**జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రం, ప్రజావాణి :-**
కలెక్టర్ గారికి వినతి
బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు మరియు జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య BRSV (భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం) రాష్ట్ర పిలుపుమేరకు గద్వాల జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్లో ప్రజావాణి కార్యక్రమం యందు బీఆర్ఎస్వి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది ఈ సందర్భంగా బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కురువ పల్లయ్య మాట్లాడుతూ.జిల్లాలోని ప్రైవేటు స్కూల్స్ లలో వసూలు చేస్తున్న అధిక ఫీజుల దోపిడీ ని అరికట్టాలి. ప్రభుత్వం ఫీజుల నియంత్రణ చట్టంను అమలు చేయాలి ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి ప్రభుత్వం విద్యారంగం పట్ల నిర్లక్ష్యం విడనాడి విద్యార్థులకు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి.

# సాంస్కృతిక 'సాఫ్ట్ పవర్'కు అంతర్జాతీయ గుర్తింపు



**బషీర్ బాగ్, జూన్ 22 (సామాజిక తెలంగాణ) :**
2014లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఐక్యరాజ్యసమితి సాధారణ సభ వేదికపై "అంతర్జాతీయ యోగా దినోత్సవం" ఆలోచనను ప్రతిపాదించినప్పుడు, కేవలం 90 రోజుల్లోనే రికార్డు స్థాయిలో 177 దేశాల మద్దతుతో ఆ తీర్మానం ఆమోదం పొందుతుందని పేర్కొంది. 2014 డిసెంబర్ 11న ఐక్యరాజ్యసమితి జూన్ 21ను అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ప్రకటించడం కేవలం భారతదేశానికి దౌత్యపరమైన విజయమే కాకుండా, ఆధునిక చరిత్రలో భారతదేశ సాంస్కృతిక 'సాఫ్ట్ పవర్' ప్రపంచవ్యాప్తంగా అత్యంత విస్తృతంగా వ్యాపించడానికి నాంది పలికిన చారిత్రాత్మక ఘట్టంగా నిలిచింది.గత 12 సంవత్సరాల ప్రయాణం యోగా ఇక కొద్దిమంది యోగులు లేదా ఫిట్నెస్ స్టూడియోలకే పరిమితమైన సాధన కాదని స్పష్టంగా నిరూపించింది. అది ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ప్రజలను కలిపే ఒక సామూహిక సాంస్కృతిక భాషగా పరిణామం చెందిందాని పేర్కొంది. భారత ప్రభుత్వ ఆయుష్ మంత్రిత్వ శాఖ దేశవ్యాప్తంగా యోగాను ప్రజల దైనందిన జీవితంలో అంతర్భాగంగా మార్చేందుకు కృషి చేస్తుండగా, విదేశాంగ మంత్రిత్వ శాఖ, ప్రపంచవ్యాప్తంగా ఉన్న భారత రాయబార కార్యాలయాలు, హైకమిషన్లు యోగాను అంతర్జాతీయ దౌత్యంలో అత్యంత ప్రభావవంతమైన సాధనంగా మలిచాయనీ పేర్కొంది.

# భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా పెద్దపల్లి జిల్లా అధ్యక్షురాలిగా వడ్డేపల్లి (చిలుక)భారతి నియామకం



**జూన్ సామాజిక తెలంగాణ గోదావరిఖని న్యూస్**
భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు గారి ఆదేశాల మేరకు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి పెద్దపెల్లి జిల్లా భారతీయ జనతా మహిళా మోర్చా అధ్యక్షురాలుగా శ్రీమతి వడ్డేపల్లి (చిలుక)భారతి ని నియమించడం జరిగింది. సందర్భంగా ఈ సందర్భంగా వడ్డేపల్లి(చిలుక) భారతి మాట్లాడుతూ పెద్దపెల్లి జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలుగా, నా నియామకానికి కృషి చేసిన భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ శిల్పా రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

# సత్వర పరిష్కారమే లక్ష్యం..

**- సబ్ కలెక్టర్**






కల్లూరు, (జూన్ 22) సామాజిక తెలంగాణ.
ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, వాటికి సత్వర పరిష్కారం కల్పించాలనే ఉద్దేశంతో సబ్ కలెక్టర్, కల్లూరు ఈరోజు ఉదయం సబ్-కలెక్టర్ కార్యాలయం, కల్లూరులో 'ప్రజావాణి' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన సంబంధిత అధికారులతో కలిసి ప్రజల నుండి అందిన వినతులు, ఫిర్యాదులు మరియు సమస్యలను స్వీకరించి, వాటిని క్షుణ్ణంగా పరిశీలించారు. అర్జీదారులు వివరించిన సమస్యలను ఓర్పుతో ఆలకించిన ఉప కలెక్టర్, ప్రతి అర్జీని సంబంధిత శాఖ అధికారులకు పంపిస్తూ, నిబంధనలకు అనుగుణంగా త్వరితగతిన పరిశీలించి పరిష్కరించేందుకు తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజలకు పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన పరిపాలన అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రజావాణి ద్వారా ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారం కల్పించేందుకు జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందని ఉప కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## సిపిఎం కూకట్పల్లి మండల కమిటీ వినతితో ప్రగతి నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల సందర్శించిన ఎంఈఓ.




కూకట్పల్లి సామాజిక తెలంగాణ.
కూకట్పల్లి ఎంఈఓ రవీందర్ కూకట్పల్లి మండలంలోని ప్రగతి నగర్ జగదిరిగుట్ట లో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ను సందర్శించడం జరిగింది గత మూడు రోజుల కిందట సిపిఎం కూకట్పల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలను మెరుగుపరచాలని ప్రైవేటు పాఠశాలలో ఫీజులతో పిన్ని అరికట్టాలని కోరుతూ ఫిర్యాదు చేయడం జరిగింది దానికి స్పందించిన కూకట్పల్లి ఎంఈఓ రవీందర్ ప్రభుత్వ పాఠశాలను సందర్శి ంచి అక్కడ మౌలిక సౌకర్యాలు కల్పించడానికి కృషి చేస్తానని అలాగే వర్షాకాలంలో పాత బిల్డింగ్ ఉన్నందున స్లాబ్ నుండి నీరు కారుతుందని పెచ్చులోడుతున్నాయని టాయిలెట్స్ శుభ్రంగా లేవని తరగతులు గదులు పెంచాలని ఉపాధ్యాయులను నియమించాలని ఇలాంటి విషయాలను సిపిఎం కూకట్పల్లి శాఖ బృందం ఎంఈఓకి తెలియజేయడం జరిగింది వీలైన మేరకు చిన్నచిన్న సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని అలాగే బిల్డింగ్ మరమ్మత్తులు కూడా చేయిస్తామని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఎం కూకట్పల్లి శాఖ కార్యదర్శి పల్లి ధర్మారావు కృష్ణారావు సోమేశ్ అప్పారావు బాలరాజ్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారనిఎం శంకర్ సిపిఎం కూకట్పల్లి మండల కార్యదర్శి తెలియజేసారు.

# సత్తుపల్లి లో వైద్య సేవలు భేష్..

**- రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**





సత్తుపల్లి. (జూన్. 22) సామాజిక తెలంగాణ.
సత్తుపల్లిలో ప్రతిభ కలిగిన డాక్టర్లు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వైద్య సేవలు బేష్ అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. డాక్టర్ సురేష్ రామాల, శిరీష దంపతుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న న్యూ స్టార్ హాస్పిటల్ ను ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయితో కలిసి సందర్శించిన సందర్భంగా తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ మారుతున్న కాలానికి, ప్రజల
అవసరాలకు తగ్గట్టుగా పట్టణాల స్థాయిలో సత్తుపల్లిలో కార్పొరేట్ వైద్య సేవలు తక్కువ ఖర్చుతో అందించడానికి పలువురు డాక్టర్లు మల్టీ స్పెషాలిటీ ఎమర్జెన్సీ హాస్పిటల్స్ ను ప్రారంభించి సకాలంలో ఈ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందించడానికి శ్రీకారం చుట్టడం సంతోషంగా ఉందన్నారు. చిన్నపిల్లల , ఎమర్జెన్సీ, జనరల్, సర్జరీ అనుభవం కలిగిన డాక్టర్లచే వైద్యం అందించడానికి ఏర్పాటు చేసిన న్యూ స్టార్ హాస్పిటల్ యాజమాన్యానికి అభినందించి శు భాకాంక్షలు తెలిపారు.

## భూగర్భ గనుల్లోని అధికారిలు దీర్ఘకాలికంగా ఒకే చోట విధుల్లో ఉండడం వల్ల తమ కింద ఉన్న కార్మికులతో లావాదేవీలు ఇతరత్రా వ్యాపారాలు నడిపిస్తూ ఉచిత మాస్టర్లు వేస్తున్నారు.

జూన్ సామాజిక తెలంగాణ గోదావరిఖని న్యూస్
అధికారులు సింగరేణి సంస్థ భూగర్భ గనుల్లో కార్మికులకు కేటాయించిన పనులలో ఎవరి పనివారూ చేసుకుంటా పోతా ఉన్నా గాని కొందరు అధికారులు భూగర్భ గనుల లో సమయపాలన లేకుండా వారికి ఇష్టం వచ్చినప్పుడు దిగుడు లేదంటే పైనే ఉంటూ కార్మికులను వేధింపులకు గురి చేస్తున్నారని కార్మికులు కష్టపడి పని చేస్తున్నప్పుడు కొందరూ అధికారులు భూగర్భంలోకి సరిగా ఎందుకు దిగటం లేదని రూములలో కూర్చొని కాలయాపన చేస్తున్నారని సరైన ఉత్పత్తి రాక గనులు మూతపడే పరిస్థితి వస్తున్న చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని గతంలో సీనియర్ అధికారులు భూగర్భంలోకి దిగి పనుల మీద ఉత్పత్తి మీద దృష్టిని సాధించి సంస్థను కాపాడటానికి దృఢ సంకల్పంతో ముందుకు పోయే వారని ఇప్పుడున్న పరిస్థితులలో కొందరు అధికారులు సంవత్సరాలకొద్దీ ఒకే దగ్గర పని చేసుకుంటూ ఉంటూ వారి పైన వచ్చే కొత్త అధికారులను మభ్యపెట్టుకుంటూ యూనియన్ లీడర్లతో మమేకమై వారికి కూడా ఉచిత మస్టర్ ఇస్తూ సింగరేణి సంస్థ భూగర్భ గనులను దివల తీసే పరిస్థితి వచ్చిందని తద్వారా భవిష్యత్తులో భూగర్భ గనుల కార్మికులకి బదిలీలు ఎక్కువగా జరిగే అవకాశం ఉందని వారి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు... సింగరేణి సంస్థను భూగర్భ గనులను కాపాడవలసిన బాధ్యత అధికారులు కార్మికులు కలిసి పనిచేస్తేనే సాధ్యమవుతుందని యూనియన్ నాయకులకు ఉచిత మాస్టర్ ఇచ్చి అధికారులు మభ్యపెట్టడం వలన సమస్త నష్టాల్లోకి వెళుతుందని మా భవిష్యత్తు ఏమిటని యువ కార్మికులు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు... ఇకనైనా ఉన్నత అధికారులు సంస్థపై ప్రత్యేక దృష్టి పెట్టి సింగరేణి సంస్థని కాపాడాలని యూనియన్ నాయకులకు కూడా ఉచిత మాస్టర్ ఇవ్వద్దని సమస్యలు ఉంటే డ్యూటీ అయిపోయిన తర్వాత యాజమాన్యంతో మాట్లాడే విధంగా చర్య తీసుకోవాలని మరియు దీర్ఘకాలికంగా ఒకే దగ్గర ఉద్యోగం చేస్తున్న అధికారులను బదిలీలు చేపట్టాలని మార్పులు చేర్పులు అవసరమని కొందరికి బదిలీలు అయినా కూడా వారు రాజకీయ ప్రోత్సంతో రికమండేషన్లను చేసుకొని ఆగుతున్నారని వారికి ఎంత పట్టు ఉంటే అలా చేసుకుంటారని అందుకే సంస్థ పదికాలల పాటు ఉండాలి అంటే యాజమాన్యం గట్టి చర్య తీసుకోవాలని యువ కార్మికులు కోరుతున్నారు.

## ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పరిపాలన మూడు పర్యాయాలు సుపరిపాలన లో సందర్భంగా జనగామ మండలం, పవర్ హౌస్ కాలనీ లో సామాజిక సేవా కార్యక్రమం

జూన్ సామాజిక తెలంగాణ గోదావరిఖని న్యూస్
భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మూడు పర్యాయాల (12 సంవత్సరాల) సుపరిపాలన సందర్భంగా, దేశ ప్రజల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాల ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేయడం లక్ష్యంగా జనగామ మండలంలో ఒక కార్యక్రమం నిర్వహించబడింది.
బి.జె.పి పార్టీ రామగుండం నియోజకవర్గ ఇంచార్జ్ మరియు రాష్ట్ర ఓబీసీ మోర్చ ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి సూచనల మేరకు, జనగామ మండల పరిధిలోని 7వ డివిజన్ పవర్ హౌస్ కాలనీ లో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (MPPS) లో చిన్నారులకు నోట్‌బుక్స్, పెన్నులు, పెన్సిళ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గుండబోయిన భూమయ్య, సీనియర్ నాయకులు తడగొండ నర్సయ్య, భూమయ్య, బండారి శ్యామ్,బియ్యల మహేందర్ కొట్టే నరేష్, జక్కన బాలు, శిలారపు కల్యాణ్, పాఠశాల ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యాయినీలు పాల్గొన్నారు.




ఈ సందర్భంగా మండల అధ్యక్షులు గుండబోయిన భూమయ్య మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని అన్నారు. పి.ఎం కిసాన్ యోజన, పి.ఎం ఆవాస్ యోజన, జనధన్ యోజన, సుకన్య సమృద్ధి యోజన, అయుష్మాన్ భారత్, స్వచ్ఛ భారత్ వంటి పథకాలు సామాన్య ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచాయని తెలిపారు. అలాగే ఉచిత రేషన్ బియ్యం పంపిణీ, వందే భారత్ రైలు సేవలు వంటి కార్యక్రమాలు దేశ అభివృద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టబడతాయని తెలిపారు.

# సీఎం రేవంత్ ను విమర్శించే అర్హత మాజీ ఎమ్మెల్యే చిట్టెంకు లేదు

**-ప్రతిరోజు వెల్లువలా ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశాలు**

**-పూర్తిస్థాయి రైతుల పక్షపాతి ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం**

**-ప్రెస్ మీట్ లో కాంగ్రెస్ నాయకులు**




మక్తల్ 22 జూన్ (సామాజిక తెలంగాణ)
సీఎం రేవంత్ రెడ్డి ని విమర్శించే అర్హత స్థాయి మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి కి లేదని మక్తల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తేల్చి చెప్పారు సోమవారం మక్తల్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గణేష్ కుమార్ సీనియర్ నాయకులు కట్ట సురేష్ కుమార్ గుప్తా మాట్లాడుతూ కేసీఆర్ కాలిగోటికి సీఎం రేవంత్ రెడ్డి సరిపోరని మాజీ ఎమ్మెల్యే చిట్టెం అన్నారని అయితే కేసీఆర్ నుంచి సీఎం కుర్చీ ని దూరం చేసి అదే సీఎం కుర్చీలో రేవంత్ రెడ్డి కూర్చున్నారని అన్నారు ఎమ్మెల్సీ ఎమ్మెల్యే ఎంపీ సీఎం గా రేవంత్ రెడ్డి అనేక అభివృద్ధి పనులు చేపడుతున్నారని తెలిపారు ప్రతి రోజూ సీఎం గా రివ్యూలు అభివృద్ధి పనుల్లో పాల్గొంటారని ఫాం హౌస్ కు పరిమితం కాలేదని అన్నారు మంత్రి వాకిటి శ్రీహరి రోజుకు 20 గంటలు పని చేస్తూ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారని అన్నారు ఎమ్మెల్యేగా గెలిచిన 18 రోజుల్లో సంగంబండ బండరాయి పగలగొట్టి 20పైగా గ్రామాలకు సాగునీరు అందించారని అన్నారు మూడుసార్లు ఎమ్మెల్యే 18 సంవత్సరాలు అధికారంలో ఉన్న రామ్మోహన్ రెడ్డి సంగంబండ బండరాయి పగలగొట్టలేదని విమర్శించారు ఆగమేఘాలమీద ఎన్నికల సమయంలో ఆసుపత్రి కి శంకుస్థాపన చేసి తట్టేడు మట్టి తీయలేదని అన్నారు. మంత్రి వాకిటి శ్రీహరి గారి సహకారంతో 150 పడకల ఆసుపత్రి పనులు శరవేగంగా జరుగుతున్నాయని దసరాలోపు ఆసుపత్రిని ప్రారంభించేందుకు కృషి చేస్తున్నారని అన్నారు ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఆత్మకూరు గద్వాల మధ్య కృష్ణా నదిపై నూతన బ్రిడ్జి పలు గ్రామాల వద్ద బ్రిడ్జిలు అనేక గ్రామాలకు బీటీ రోడ్లు సిసి రోడ్లు ఇలానే అభివృద్ధి పనులతో మంత్రి వాకిటి శ్రీహరి అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నారని అన్నారు నియోజవర్గానికి దాదాపు 3500 ల ఇందిరమ్మ ఇండ్లు వచ్చాయని ఒక మక్తల్ పట్టణంలోనే 350 ఇండ్ల పనులు జరుగుతున్నాయని ప్రతిరోజు వెల్లువలా ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు జరుగుతున్నాయని అన్నారు గృహప్రవేశాలు పూర్తయిన వారి దగ్గరకు వెళ్లి బిల్లులు వచ్చాయా లేదో తెలుసుకోవాలని మాజీ ఎమ్మెల్యే చిట్టెంకు సూచించారు టిఆర్ఎస్ హయాంలో నియోజకవర్గం లో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు అయినా కట్టారా అని ప్రశ్నించారు రైతు రుణమాఫీ ని పూర్తి చేసి రైతులకు మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ అందిస్తున్న ఏకైక సీఎం రేవంత్ రెడ్డి అని కొనియాడారు రికార్డు స్థాయిలో 80 లక్షల టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశారని గతంలో ఎన్నడూ ఈ స్థాయిలో ధాన్యం కొనుగోలు చేయలేదని తెలిపారు గతంలో సీఎం కేసీఆర్ కేంద్రం వద్దు కొనుగోలు చేయకపోతే తాము ఒక్క గింజ కొనుగోలు చేయబోమని చెప్పిన సంగతిని గుర్తు చేసుకోవాలని చిట్టెం కు సూచించారు రైతులకు యూరియా కోసం రేవంత్ రెడ్డి మంత్రి వాకిటి శ్రీహరి ఇప్పటికే కేంద్ర మంత్రులతోపాటు వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో రివ్యూ నిర్వహించి నియోజకవర్గానికి తగినంత స్థాయిలో యూరియాను సిద్ధం చేసి ఉంచారని తెలిపారు మక్తల్ రైల్వే స్టేషన్లో ఎరువుల రేక్ పాయింట్ ను ఏర్పాటు చేయాలని కోరుతూ ఇప్పటికే కేంద్ర మంత్రులను సీఎంను మంత్రి వాకిటి శ్రీహరి కలిసిన సందర్భాన్ని గుర్తు చేశారు యూరియా సరఫరా లో కేంద్ర ప్రభుత్వానికే సర్వ హక్కులు ఉంటాయని గుర్తు చేశారు గత ప్రభుత్వంలో అక్రమ ఇసుక ఒండ్రు మట్టి రవాణా కు అడ్డు అదుపు లేకుండా పోయిందని అన్నారు విమర్శల విషయంలో ఇప్పటికైనా మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి పద్ధతి మార్చుకొని విమర్శలు మానుకోవాలని లేకపోతే ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు ప్రెస్ మీట్ లో పాల్గొన్నవారు మక్తల్ మున్సిపల్ చైర్మన్ వి మానస హనుమంతు మండల పరిషత్ మాజీ అధ్యక్షులు బి చంద్రకాంత్ గౌడ్ కోఆప్షన్ సభ్యులు వల్లంపల్లి లక్ష్మణ్ బుక్క శంషుద్దీన్ మక్తల్ టౌన్ ప్రెసిడెంట్ ఏ రవికుమార్ మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ శాలం ఫయాజ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నీలప్ప నీల గౌడ్ శంకర్ ఓబులేష్ గుడెబల్లూర్ నాగరాజ్ ఉస్సాముద్దీన్ మంజూరు ఇలాహి (ఎన్ ఎస్ యు ఐ) నియోజకవర్గం అధ్యక్షులు అఫ్రోజ్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వి భాస్కర్ రవి చిట్యాల అశోక్ తదితరులు పాల్గొన్నారు

# గ్రామ పంచాయతీల అభివృద్ధిలో కీలక పాత్ర

**- పోషి స్తున్న ఉపసర్పంచులకు ప్రాధాన్యత కల్పించాలని ఎమ్మెల్యేకు వినతి**

సామాజిక తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం న్యూస్, జూన్ 22

చౌటుప్పల్ మండల ఉప సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షులు బొమ్మకంటి కిషోర్ గారి ఆధ్వర్యంలో.... మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారిని కలిసి ఉప సర్పంచ్‌ల హక్కుల పరిరక్షణ, సమస్యల పరిష్కారం మరియు స్థానిక సంస్థల బలోపేతానికి సంబంధించిన పలు డిమాండ్లతో వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఇటీవల కొన్ని సోషల్ మీడియా వేదికలు మరియు టెలివిజన్ ఛానళ్లలో ఉప సర్పంచ్‌ల చెక్కు సంతకం (చెక్ పవర్) అధికారాలను రద్దు చేయనున్నట్లు వస్తున్న వార్తలపై ఉప సర్పంచ్‌లు ఆందోళన వ్యక్తం చేశారు. ఉప సర్పంచ్‌లకు ప్రస్తుతం ఉన్న హక్కులు, అధికారాలను యథాతథంగా కొనసాగించాలని ఎమ్మెల్యే గారిని కోరారు. అదే విధంగా గ్రామ పంచాయతీల అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న ఉప సర్పంచ్‌లు మరియు వార్డు సభ్యులకు



గౌరవప్రదమైన నెలవారీ వేతనాలు ప్రభుత్వం మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. స్థానిక ప్రజా ప్రతినిధులుగా సేవలందిస్తున్న ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యుల ఆర్థిక భద్రత కోసం తగిన గౌరవ వేతనాలు కల్పించాలని కోరారు. ఈ అంశాలపై స్పందించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారు ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యుల సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వం స్థాయిలో చర్చించి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కందకట్ల సురేందర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు బాతరాజు ధనుంజయ్, మండల ప్రధాన కార్యదర్శి బోయే సదానందం, అలాగే మండలంలోని ఉప సర్పంచ్‌లు ఫకీర్ శ్రీనివాస్ రెడ్డి, గడ్డం సత్యం, చిన్నం బాలరాజు, ఉప్పునూతల నరసింహ, పెరుమాండ్ల లింగస్వామి, ప్రభాకర్ రెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ ( డి) పార్టీ తెలంగాణ ఉద్యమకారుడు తోడేటి శంకర్ గౌడ్ అవినీతి ఆరోపణలతో సస్పెన్షన్



జూన్ సామాజిక తెలంగాణ గోదావరిఖని న్యూస్

రామగుండం నియోజకవర్గం గతంలో టిఆర్ఎస్( డి )పార్టీలో రాష్ట్ర నాయకుడిగా పనిచేసినాడు దీనితోపాటు అదే పార్టీ స్థాపించిన టిఆర్ఎస్ పార్టీ తెలంగాణ ఉద్యమకారుల వేదిక ఆర్థిక సహాయం అందించినప్పుడు తోడేటి శంకర్ గౌడ్ ఆర్థిక సహాయం అందించారు అయినప్పటికీ పార్టీపై విశ్వాసాన్ని మరిచి తెలంగాణ రక్షణ పార్టీ( డీ)లో పని చేసినాడు ఇటీవల తెలంగాణ రక్షణ పార్టీ తరపున ఉద్యమకారుల కోసం ఒక సంఘం ఏర్పడి చేసి వారికి ప్రభుత్వం నుండి ఆర్థికసహాయం కోసం పోరాటాలు చేస్తున్నారు దీనితో కూడా నాయకుడిగా శంకర్ గౌడ్ ఉద్యమకారుల నుండి డబ్బులు వసూలు చేశారని ఆరోపణలతో తెలంగాణ రక్షణ సమితి అధ్యక్షుడు నరాల సత్యనారాయణ గౌడ్, శంకర్ గౌడ్ ను పార్టీ నుండి సస్పెండ్ చేసినరు ఈ విషయమై ఆయన వివరణ కోరగా పార్టీ పరువు పోయే విధంగా అక్రమ వసూలు చేస్తూ పార్టీ ప్రతిష్టను దిగజార్చాడని అందుకే సస్పెండ్ చేశామని ఇంకా ఎంతవరకు వసూలు చేశాడు విచారణ జరిపించి చర్యలు తీసుకుంటామని తెలియజేశారు ఇది ఇలా ఉంటే ఉద్యమకారుల నుండి పదవులు ఇస్తానని చెప్పి ఒక్కొక్క వద్దనుండి వేల రూపాయలను వసూలు చేసినట్టుగా చెబుతున్నారు .

# విశాల భారతి హై స్కూల్‌లో ఘనంగా 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహణ

సామాజిక తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మున్సిపాలిటీ న్యూస్, జూన్ 22

విశాల భారతి హై స్కూల్ చౌటుప్పల్ లో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో ప్రత్యేక యోగా కార్యక్రమాన్ని నిర్వహించి విద్యార్థులు, అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొని వివిధ యోగా ఆసనాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చైతన్య క్రాంతి వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, యోగా భారతదేశం ప్రపంచానికి అందించిన గొప్ప వరమని అన్నారు. యోగా సాధన ద్వారా శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత, ఆత్మవిశ్వాసం మరియు క్రమశిక్షణ పెంపొందుతాయని పేర్కొన్నారు. నేటి ఆధునిక జీవనశైలిలో ప్రతి ఒక్కరూ యోగాను తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. విద్యార్థులు చిన్న వయస్సు నుంచే యోగా అలవాటు చేసుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన భవిష్యత్తును నిర్మించుకోవచ్చని సూచించారు. యోగ గురువు ఆచార్య బాలకృష్ణ అష్టాంగ యోగా నియమాల ప్రాముఖ్యతను వివరిస్తూ, ఇవి కేవలం శారీరక వ్యాయామాలు మాత్రమే కావని, సంపూర్ణ జీవన విధానమని పేర్కొన్నారు. మహర్షి పతంజలి అందించిన ఈ అష్టాంగ మార్గం మనిషిని శారీరకంగా, మానసికంగా మరియు ఆధ్యాత్మికంగా ఉన్నత స్థితికి చేరుస్తుందని ఆయన వివరించారు. పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ,






యోగా విద్యార్థులలో ఏకాగ్రత, జ్ఞాపకశక్తి మరియు మానసిక స్థైర్యాన్ని పెంచడంలో ముఖ్యపాత్ర పోషిస్తుందని తెలిపారు. విద్యతో పాటు యోగా వంటి ఆరోగ్యకరమైన అలవాట్లను కూడా పెంపొందించుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో యోగా గురువు బాలకృష్ణ, యోగా ఇన్‌స్ట్రక్టర్ ఝాన్సీ ఆధ్వర్యంలో విద్యార్థులు సూర్య నమస్కారాలు, ప్రాణాయామం మరియు పలు యోగా ఆసనాలను ప్రదర్శించారు. యోగా వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను వారు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు, బి.ఎడ్. కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపులో యోగాను నిత్యజీవితంలో భాగంగా చేసుకొని ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి కృషి చేయాలని అందరూ సంకల్పించారు.

## ఇబ్రహీంపట్నం మండలంలో విత్తన మేళాలు

**- మండల వ్యవసాయ అధికారి రాజ్ కుమార్**



జగిత్యాల సామజిక తెలంగాణ జిల్లా ప్రతినిధి

ఇబ్రహీంపట్నం మండలంలోని అన్ని రైతు వేదికలలో ఈ నెల 23వ తేదీ నుంచి 30వ తేదీ వరకు విత్తన మేళాలను నిర్వహించనున్నట్లు మండల వ్యవసాయ అధికారి రాజ్ కుమార్ తెలిపారు. ప్రభుత్వం సూచించిన ఏడు సన్న రకాల నాణ్యమైన వరి విత్తనాలను రైతులకు అందుబాటులో ఉంచనున్నట్లు పేర్కొన్నారు. రైతులు తమ అవసరాలకు అనుగుణంగా ఒకే చోట నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేసుకునే అవకాశం కల్పించినట్లు తెలిపారు. అలాగే పంటలలో సమర్థవంతమైన పోషక నిర్వహణకు ఉపయోగపడే నానో యూరియా, నానో డీఏపీ కూడా మేళాలలో అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. వీటి వినియోగంతో ఎరువుల సామర్థ్యం పెరిగి సాగు ఖర్చులు తగ్గే అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం వానాకాల సాగు సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో మండల రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, తమ సమీప రైతు వేదికను సందర్శించి అవసరమైన విత్తనాలు, నానో యూరియా, నానో డీఏపీని కొనుగోలు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి రాజ్ కుమార్ సూచించారు.

## కాంతి హైస్కూల్ లో ఘనంగా 27వ వార్షికోత్సవ వేడుకలు




ఆర్మూర్,జూన్ 22 (సామాజిక తెలంగాణ):

ఆర్మూర్ పట్టణం లోని కాంతి హైస్కూల్ లో పాఠశాల యొక్క 27 వవార్షికోత్సవ వేడుకలు విద్యార్థిని విద్యార్థుల మధ్య ఘనంగా నిర్వహించారు.కాంతి హై స్కూల్ కరస్పాండెంట్ అండ్ ప్రిన్సిపల్ కాంతి గంగారెడ్డి మాట్లాడుతూ ఆర్మూర్ పట్టణంలో 1999 వ సంవత్సరంలో ఎన్నో ఆశయాలతో విద్య అభివృద్ధే ధ్యేయంగా దృఢ సంకల్పంతో విద్యా పరిమాణాలకు అనుకూలంగా మా యొక్క పాఠశాలను స్థాపించి నేటికి 27 సంవత్సరాలు పూర్తి చేసుకున్నామని తెలిపారు. ఈ యొక్క సుదీర్ఘ ప్రయాణంలో ఆర్మూర్ పట్టణంలో కార్పొరేట్ కి దీటుగా విద్యారంగంలో పాఠశాలకు కావలసినటువంటి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యార్థులకు నాణ్యమైన పద్ధతిలో బోధించడానికి కావలసినటువంటి పరికరాలను మా పాఠశాలలో తీసుకురావడం చాలా గర్వంగా ఉంది అని చెప్పారు. ఈ యొక్క కాంతి పాఠశాలలో గత 27 సంవత్సరాలుగా విద్య, సాంస్కృతిక,క్రీడారంగంలో విశేష సేవలు అందిస్తూ వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసిందని విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు. ఈ శుభ సందర్భంలో చిన్నారి బాలబాలికలతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులందరికీ సమక్షంలో కేక్ కట్ చేసి పిల్లలందరికీ స్వీట్స్ తినిపించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు,ఉపాధ్యాయులు కాంతి హై స్కూల్ మేనేజ్మెంట్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ విద్యాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

**- చెరుకు శ్రీనివాస్ రెడ్డి**

**- దౌల్తాబాద్ లో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటుకు స్థల పరిశీలన.**

దౌల్తాబాద్ జూన్ 22(సామజిక తెలంగాణ )

గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన విద్యా అవకాశాలను బలోపేతం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని దుబ్బాక నియోజకవర్గ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. దౌల్తాబాద్ మండల కేంద్రంలో ప్రతిపాదిత తెలంగాణ పబ్లిక్ స్కూల్ నిర్మాణానికి సంబంధించిన స్థలాన్ని శనివారం ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దౌల్తాబాద్‌లో సుమారు రూ.24 కోట్ల వ్యయంతో తెలంగాణ పబ్లిక్ స్కూల్ మంజూరైందని తెలిపారు. అత్యాధునిక అంతర్జాతీయ ప్రమాణాలతో, విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులతో ఈ విద్యాసంస్థను నిర్మించనున్నట్లు చెప్పారు. ప్రీ-ప్రైమరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు సెమీ రెసిడెన్షియల్ విధానంలో విద్య అందించేలా పాఠశాలను అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు కూడా నగరాల్లోని విద్యార్థులతో సమానంగా నాణ్యమైన విద్యను అభ్యసించే అవకాశాలు కల్పించడమే ఈ ప్రాజెక్టు












ప్రధాన ఉద్దేశమని ఆయన అన్నారు. పాఠశాలలో స్మార్ట్ తరగతి గదులు, సైన్స్ మరియు కంప్యూటర్ ల్యాబ్‌లు, డిజిటల్ లైబ్రరీ, క్రీడా మైదానాలు, విద్యార్థుల వసతి సదుపాయాలు వంటి ఆధునిక వసతులు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. ఈ పాఠశాల ఏర్పాటుతో దౌల్తాబాద్ మండలంతో పాటు పరిసర గ్రామాల విద్యార్థులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. స్థల పరిశీలన కార్యక్రమంలో ఎడ్యుకేషన్ ఈఈ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి రామస్వామి, మండల విద్యాధికారి గజ్జల కనకరాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఐలాపురం కనకయ్య, వైస్ చైర్మన్ మద్దెల స్వామి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పడాల రాములు, స్థానిక సర్పంచ్ ముచ్చుమర్రి అనురాధ-రమేష్, బండారు లాలూ, బొక్కల నాగరాజు, రాయపోల్ మండల అధ్యక్షుడు తప్పెట సుధాకర్, టీపీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి గణేష్ పంచమి, ఉపసర్పంచ్ ఆది బాలకృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి జనగామ మల్లారెడ్డి, బాల్‌శేఖర్ రెడ్డి, బోర్రోల్ల స్వామి, పంజా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కొప్పునూరు గ్రామ సమిష్టి ఆస్తి 116 ఎకరాల పెద్ద నట్టు

**-భూమిపై వచ్చిన జీవో 99 వెంటనే రద్దు చేయాలలి**

**- కొప్పునూరు గ్రామ రైతు కమిటీ సభ్యులు**

**-కొప్పునూరు గ్రామ రైతులు, ప్రజలు**






వనపర్తి జిల్లా ప్రతినిధి సామాజిక తెలంగాణ

కొల్లాపూర్ ఆర్డిఓ కు, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందించిన కొప్పునూరు గ్రామ ప్రజలు. కొప్పునూరు గ్రామ ప్రజల పేరు మీద పట్టా అయి ఉన్న 116 ఎకరాల పెద్దనట్టు భూమిని కొప్పునూరు గ్రామ ప్రజలకు చెందే విధంగా అమలు చేయాలని గ్రామ ప్రజలు కోరారు. జీ.వో 99 రద్దుచేయాలని మంత్రి జూపల్లి కృష్ణారావు ను కొప్పునూరు గ్రామ ప్రజలు కోరుతున్నారు. లేని పక్షంలో కొప్పునూరు గ్రామ ప్రజలందరితో మహాధర్నాకు సిద్ధమవుతామని జి.ఓ 99 ని రద్దు చేసే వరకు పోరాటం కొనసాగిస్తామని గ్రామ ప్రజలు తెలిపారు. కొప్పునూరు గ్రామ ప్రజలకు ఎలాంటి సమాచారం లేకుండా ప్రజల అభిప్రాయం లేకుండా జీవో 99 ను తీసుకు రావడం ఏంటని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఆ యొక్క పెద్ద నట్టు 110 ఎకరాల భూమి కోర్టులో ఉన్నది గ్రామ ప్రజల పైన సుమారు 100 మంది పైన పెద్దన్నట్టు భూమి గురించి అక్రమ కేసులు అయ్యాయని ఆ యొక్క కేసుల కోసం నేటికీ కోర్టుల చుట్టూ కొప్పునూరు గ్రామ ప్రజలు తిరుగుతు ఉన్నారు. ఇవన్నీ కాదని ఇప్పుడు కొప్పునూరు గ్రామ ప్రజల సమిష్టి ఆస్తి పెద్దనట్టు భూమి మాది అని కొందరు రెవిన్యూ రికార్డులను ట్యాంపరింగ్ చేసి ఆ భూమిని చేజిక్కించుకోవాలని దుర్మార్గమైన ఆలోచన చేసినటువంటి వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఈ భూమి కొరకు కొట్లాడిన వారిపై కేసులయి కోర్ట్ల చుట్టూ తిరుగుతూనమని ఆవేదన వ్యక్తం చేశారు. నేటి వరకు కేసుల్లో ఉంటూ గ్రామ ప్రజలందరం న్యాయస్థానం లో చట్టపరంగా పోరాడుతూ ఉండగా నేడు కొప్పునూరు గ్రామ ప్రజలకు పెద్ద నట్టు భూమిని ప్రజలకు కాకుండా జీవో 99 తీసుకురావడంతో కొప్పునూరు గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. పెద్దన్నట్టు భూమి 116 ఎకరాలు కొప్పునూరు గ్రామ ప్రజల ఉమ్మడి ఆస్తి అని ఈ భూమి కొరకు ఎంతవరకైనా పోరాడుతామని గ్రామ ప్రజలు ముక్తకంఠంగా ఖండిస్తున్నామన్నారు.

## యువత గల్లీ స్థాయి నుండి ఢిల్లీ స్థాయికి ఎదగాలి

**- వర్త్య బాబు నాయక్**

**-మోకిలా తాండ యువతకు రూ.2.5 లక్షల విలువైన క్రికెట్ కిట్, జెర్సీల పంపిణీ చేసిన : వర్త్య బాబు నాయక్**



రంగారెడ్డి జిల్లా శంకర్పల్లి 22, జూన్ ( సామాజిక తెలంగాణ ).

యువత క్రీడారంగంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, గల్లీ స్థాయి నుండి ఢిల్లీ స్థాయి వరకు ప్రతిభను చాటాలని ప్రముఖ సామాజిక వేత వర్త్య బాబు నాయక్ ఆకాంక్షించారు. శంకర్పల్లి మండలం మోకిలా తండా సర్పంచి వర్త్య శాంతమ్మ ఆధ్వర్యంలో, వర్త్య బాబు నాయక్ తన సొంత నిధులతో తాండా యువతకు సుమారు రెండున్నర లక్షల రూపాయల ( 2,50,000 ) విలువైన క్రికెట్ కిట్లు మరియు జెర్సీలను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా వర్త్య బాబు నాయక్ మాట్లాడుతూ..యువత చెడు వ్యాసనాలకు దూరంగా ఉండి, క్రీడల్లో రాణించడం ద్వారా మానసిక, శరీరక దృఢత్వాన్ని పెంపొందించుకోవచ్చని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎంతోమంది ప్రతిభావంతులైన క్రీడాకారులు ఉన్నారని, వారిని ప్రోత్సహించాలనే ఉద్దేశంతోనే ఈ క్రీడా సామాగ్రిని స్పాన్సర్ చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరు క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన పిలుపునిచ్చారు. సర్పంచి వర్త్య శాంతమ్మ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో క్రీడా సామాగ్రిని అందుకున్న తాండ యువత మరియు క్రీడాకారులు వర్త్య బాబు నాయక్ ను సర్పంచి కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాండా పెద్దలు, యువకులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల నిధులపై పారదర్శకత ఏది - ఎంఈఓ కార్యాలయంలో

**-ఆర్ టి ఐ దరఖాస్తు సమర్పణ కలాల్ రామన్ గౌడ్ ధ్వజం**



మక్తల్ 22 జూన్ (సామాజిక తెలంగాణ)

మఖ్తల్ మండలం పంచదేవ్ పాడు గ్రామ పరిధిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు కేటాయించిన ప్రభుత్వ నిధుల వినియోగంలో పారదర్శకత కరువైందని తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి సమగ్ర విచారణ జరపాలని జ్యోతి రావు పూలే బీసీ సంఘం మఖ్తల్ మండల అధ్యక్షులు కలాల్ రామన్ గౌడ్ డిమాండ్ చేశారు ?పంచదేవ్ పాడు పాఠశాలలో గత రెండు ఆర్థిక సంవత్సరాలుగా (2022-2023 మరియు 2023-2024) వరకు వివిధ ప్రభుత్వ పథకాల కింద విడుదలైన నిధుల వివరాలను బహిర్గతం చేయాలని కోరుతూ మఖ్తల్ మండల విద్యాధికారి (ఎంఈఓ) కార్యాలయంలో సమాచార హక్కు చట్టం - 2005 సెక్షన్ 6(1) ప్రకారం సోమవారం దరఖాస్తు సమర్పించారు? ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వాలు పాఠశాలల బలోపేతానికి మౌలిక వసతుల కల్పనకు లక్షలాది రూపాయల నిధులు విడుదల చేస్తున్నాయి. కాంపోజిట్ స్కూల్ గ్రాంట్, స్పోర్ట్స్ గ్రాంట్ యూత్ అండ్ ఎకో క్లబ్ బడిబాట సేఫ్టీ అండ్ సెక్యూరిటీ ఏక్ భారత్ శ్రేష్ఠ్ భారత్ మరి యూనిఫాం కుట్టుకూలి నిధుల కింద పాఠశాలకు వచ్చిన నిధులు ఏ మేరకు ఖర్చయ్యాయో ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉంది స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ (ఎస్ ఎం సి)తీర్మానాలు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా నిధులు విత్డ్రా చేశారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి ?పాఠశాలకు సంబంధించిన క్యాష్ బుక్ పేజీలు బ్యాంక్ పాస్బుక్ స్టేట్మెంట్లు బిల్లులు/వోచర్ల ధృవీకరించిన నకళ్లను చట్టప్రకారం 30 రోజుల్లోగా అందించాలని లేనిపక్షంలో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో పాటు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు ?ఈ కార్యక్రమంలో జ్యోతిరావు పూలే బీసీ సంఘం కోశాధికారి రాజు సాగర్ ఊట్కూర్ మండలం అధ్యక్షులు ఉప్పరి నరసింహులు ఇతర ముఖ్య నాయకులు సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు

## టీపీసీసీ ఆధ్వర్యంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ

**- (SIR)పై BLAలకు అవగాహన - శిక్షణ శిబిరం**




ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి :-

సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (TPCC) ఆధ్వర్యంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (Special Intensive Revision - SIR) కార్యక్రమంపై బూత్ లెవెల్ ఏజెంట్లు (BLA)లకు అవగాహన కల్పించేందుకు మరియు శిక్షణ అందించేందుకు ప్రత్యేక శిక్షణ శిబిరం నిర్వహించబడనుంది.ఈ కార్యక్రమం 2026 జూన్ 23వ తేదీ ఉదయం 11.00 గంటలకు జోగిపేట సమీపంలోని సంగుపేట్ క్రాస్ రోడ్డులో గల లక్ష్మీ దేవి గార్డెన్స్లో నిర్వహించబడుతుంది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ మరియు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారు హాజరై మార్గనిర్దేశనం చేయనున్నారు.ఈ శిక్షణా శిబిరానికి తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనరసింహ గారి ఆధ్వర్యంలో నిర్వహించబడుతుంది అందోల్ నియోజకవర్గ పరిధిలోని బూత్ లెవెల్ ఏజెంట్లు (BLA\T), సర్పంచ్లు, మండల స్థాయి నాయకులు, యూత్ కాంగ్రెస్, NSUI, సోషల్ మీడియా, ఫ్రంటల్ ఆర్గనైజేషన్స్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఈ కార్యక్రమంలో తప్పనిసరిగా పాల్గొని ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై అవగాహన పెంపొందించుకోవాలని నిర్వాహకులు కోరారు.

## పదవ తరగతిలోప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఘన సన్మానం



ఆర్మూర్,జూన్ 22 (సామాజిక తెలంగాణ):

ఆర్మూర్ మండలంలోని పల్లె (హరిపూర్) గ్రామంలో సోమవారం గ్రామపంచాయతీ ఆవరణలో ఇటీవల పదవ తరగతి పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన చేపూర్ గ్రామానికి చెందిన అమూల్య,శ్రీనయ పల్లె గ్రామానికి చెందిన అశ్రీత్ విద్యార్థుల విద్యార్థులకు పల్లె గ్రామ సర్పంచ్ పార్దేమ్ మనిషా సంజీవ్ గ్రామ ఎల్క రంజిత్ ఆధ్వర్యంలో మాజీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సురకంటీ చిన్నా రెడ్డి సమక్షంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు శాలువాతో ఘనంగా సన్మానించి సర్పంచ్ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు తన సొంత డబ్బును అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు రామ్సన్,చేపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దాసరి శ్రీకాంత్,ఉపాధ్యక్షుడు సరదా గంగాధర్,కార్యదర్శి ఆది శ్రీను,మాజీ ఉపాధ్యక్షుడు జోరిగే ధర్మయ్య,సాయ గౌడ్,కొంపల్లి సుధాకర్,కొంపల్లి భూమేష్, తోడపల్లి దేవరాజ్,పట్నంరా అశోక్,భోజేందర్,తిరుపతి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ పై దాడి అమానుషం

**-నిందితులను వెంటనే అరెస్ట్ చెయ్యాలి**

**-టీయూడబ్ల్యూజే - ఐజేయు జిల్లా అధ్యక్షులు శంకర్ దయాల్ చారి**






సామాజిక తెలంగాణ ప్రతి నిధి :

ప్రభుత్వ స్థలంలో అక్రమంగా ఏర్పాటు చేసిన షాపులకు గ్రామ పంచాయతీ నోటీసులు జారీ చేసిన వార్త రాసిన మన తెలంగాణ నార్సింగి విలేకరి రాఘవేంద్రపై సోమవారం నాడు జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు టియుడబ్ల్యుజే (ఐజేయు) జిల్లా అధ్యక్షులు శంకర్ చారి పేర్కొన్నారు. ఈ విషయమై సోమవారం నార్సింగి పోలీస్ స్టేషన్ లో యూనియన్ నాయకులతో కలిసి పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పత్రికా స్వేచ్ఛను హరిస్తూ నిజాలు నిగ్గు తేల్చిన జర్నలిస్టులపై దాడులు చేయడం హేఎమైన చర్య అన్నారు. దాడికి పాల్పడిన వ్యక్తులపై పోలీసులు వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో మంగళవారం నాడు జిల్లా వ్యాప్తంగా ప్రతి మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్, తహసిల్దార్ కార్యాలయాల్లో యూనియన్ తరపున ఫిర్యాదులు చేయాలని పిలుపునిచ్చారు. పోలీసులు కాలయాపన చేసి నిందితులను అరెస్టు చేయడంలో జాప్యం చేస్తే జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేస్తామని తెలిపారు. వెంట రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డిజి శ్రీనివాస్ శర్మ, ఐజేయూ సభ్యులు కే. శ్రీనివాస్ మిన్పూర్, జిల్లా నాయకులు సత్యనారాయణ, మల్లేశం, రమేష్ గౌడ్, బైరవరెడ్డి, యాదగిరి, మన తెలంగాణ జిల్లా ప్రతినిధి ఎస్. నర్సింహా చారి,అరుణ్, అనిల్,సలీం, రాచర్ల నరేందర్ తదితరులు ఉన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ



జగిత్యాల సామజిక తెలంగాణ జిల్లా ప్రతి నిధి

సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ.టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు ఆదేశాల మేరకు ఇబ్రహీంపట్నం మండలం డబ్బా గ్రామానికి చెందిన కంఠం రూపకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును మెట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పథకం పార్టీలకు అతీతంగా అర్హులైన లబ్ధిదారులకు ఆర్థిక చేయూత అందించడమే లక్ష్యంగా అమలవుతోందన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి అందే మారుతి, మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఖుతుబుద్దీన్ పాషా, కూన సాయి తేజ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలల అక్రమ వసూళ్లపై చర్యలు తీసుకోవాలి

**-మండల విద్యాధికారికి బీఆర్ఎస్వీ శాఖ వినతిపత్రం**

చింతపల్లి,జూన్22(సామాజిక తెలంగాణ) చింతపల్లి మండల కేంద్రంలోని పలు ప్రైవేట్ పాఠశాలలు విద్యా సంస్థల కంటే స్టేషనరీ, యూనిఫాం విక్రయ కేంద్రాలుగా మారాయని బీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు ఆరెకంటి మురళి ఆరోపించారు. ఈ మేరకు సోమవారం మండల విద్యాధికారి నీరుడు అంజయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫాంలు, టైలు, బెల్టులు తదితర వస్తువులను పాఠశాలలు సూచించిన చోటే కొనుగోలు చేయాలని తల్లిదండ్రులపై ఒత్తిడి తెస్తున్నాయని అన్నారు. మార్కెట్‌లో తక్కువ ధరలకు లభించే వస్తువులను పాఠశాలల ద్వారా




అధిక ధరలకు విక్రయిస్తూ తల్లిదండ్రులను ఆర్థికంగా దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. మొదటి తరగతి నుంచి పదో తరగతి వరకు చదివే విద్యార్థులకు అవసరానికి మించి పుస్తకాలు, నోట్‌బుక్స్ కొనుగోలు చేయాలని బలవంతం చేస్తున్నారని తెలిపారు. ఎల్కేజీ, యూకేజీ విద్యార్థులకు కూడా అధిక సంఖ్యలో పుస్తకాలు విక్రయించి వేల రూపాయలు వసూలు చేస్తున్నారని పేర్కొన్నారు. అలాగే ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల కాకపోవడంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అనేక కళాశాలలు విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకుండా వేధిస్తున్నాయని ఆరోపించారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురుకుల విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాల కొరత, సిబ్బంది సమస్యలు, విద్యార్థుల భద్రత అంశాలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. విద్యార్థుల సమస్యలను అత్యవసరంగా పరిష్కరించి వారి భవిష్యత్తును కాపాడాలని ఆయన కోరారు.

# అయ్యప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు



జగిత్యాల సామజిక తెలంగాణ జిల్లా ప్రతి నిధి

మెట్‌పల్లి పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో ఉత్తర నక్షత్రం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో సకాలంలో మంచి వర్షాలు కురవాలని, రైతులకు అధిక దిగుబడులు లభించాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని ప్రార్థిస్తూ మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ దంపతులు స్వామివారికి ఆకుపచ్చ వస్త్రాన్ని సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతులు అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలని, పంటలు సమృద్ధిగా పండాలని, ప్రజల జీవితాల్లో ఆనందం వెల్లివిరియాలని అయ్యప్ప స్వామిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.

# లడ్డారం భూములు కోల్పోతున్న దళిత రైతులు కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా, నిరసన

**-ఎమ్మార్పీఎస్ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం**

**-దళిత రైతులకు ప్రభుత్వం అన్యాయం చేయొద్దు,**

**-మైసగళ్ళ బుచ్చేంద్ర మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సంగారెడ్డి**

సామాజిక తెలంగాణ ప్రతినిధి

పటాన్చెరు మండలం లగ్గారం గ్రామంలో సర్వేనెంబర్ 498 22 ఎకరాలు దళిత రైతుల అసైన్డ్ భూములు ప్రభుత్వం తీసుకోవద్దని ఈరోజు కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి నిరసన వ్యక్తం చేయడం జరిగింది అలాగే జిల్లా కలెక్టర్ గారికి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో మైసగళ్ల బుచ్చేంద్ర మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ,గత 50 సంవత్సరాలుగా దళిత రైతులు అసైన్డ్ భూముల్లో పంటలు వేసుకొని జీవనం కొనసాగిస్తున్నారు వారికి వేరే జీవనాధారం లేనందున ఇట్టి భూములను సాగు చేసుకుని జీవిస్తున్నారు, దళిత రైతుల జీవనాధారం లేకుండా ప్రభుత్వము తీసుకోవడం రైతులను నట్టేట ముంచడమే జిల్లాలో అనేక ప్రాంతాల్లో ప్రభుత్వ భూములు ఉన్నప్పటికీ దళితులనే టార్గెట్ చేసి దళితుల అసైన్డ్ భూములు లాక్కోవడము దళితులపైన ప్రభుత్వానికి వివక్షత ఉందా అని






మేము ప్రశ్నిస్తున్నాం

దళితుల అసైన్డ్ భూములకు రక్షణ కల్పించాల్సిన ప్రభుత్వమే దళితుల భూములు లాక్కోవడం ఎంతవరకు సమంజసం అని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాం,

ఇప్పటికైనా ప్రభుత్వం దళితుల పక్షాన న్యాయం చేయాలని వారికి పట్టా పాస్ బుక్ లు ఇచ్చి నేమ్ చేయాలని ప్రభుత్వాన్ని అధికారులను విజ్ఞప్తి చేస్తున్నాం,

ఈ కార్యక్రమంలో

ఫోటోల వెంకటేష్ మాదిగ ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు,

కేసారం నటరాజ్ మాదిగ ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి,

బండ రాజు మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి , జీవన్ మాదిగ

మల్లేష్,

భూములు కోల్పోతున్న రైతులు మహిళలు పాల్గొన్నారు,

సామాజిక ఉద్యమా నమాస్కారలతో...

మైసగళ్ళ బుచ్చేంద్ర మాదిగ ఎం ఆర్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు సంగారెడ్డి

# గాజులపల్లి లో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం

దౌల్తాబాద్, జూన్ 22(సామజిక తెలంగాణ ) గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని గాజులపల్లి గ్రామంలోని ఉపాధి హామీ పథకం నిధులతో రూ.5 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో రహదారులు, తాగునీరు, డ్రైనేజీ వంటి మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ముఖ్యంగా ఎస్సీ కాలనీల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తూ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించే దిశగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రజల అవసరాలను గుర్తించి దశలవారీగా అభివృద్ధి పనులు చేపడతామని పేర్కొన్నారు.సీసీ రోడ్డు నిర్మాణం పూర్తయితే కాలనీవాసులకు రాకపోకలు సులభతరం కావడంతో పాటు వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు తొలగిపోతాయని గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పంజా రమేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పడాల రాములు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఐలాపురం కనకయ్య యాదవ్, వైస్ చైర్మన్ మద్దెల స్వామి, సర్పంచులు ముచ్చమర్రి అనురాధ రమేష్, బండారు లాలూ, సీనియర్ నాయకులు కర్నాల శ్రీనివాసరావు, టీపీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి గణేష్ పంచమి, మండల ప్రధాన కార్యదర్శి జనగామ మల్లారెడ్డి, ఉప సర్పంచులు ప్రేమ్ కుమార్, ఆది బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు



# ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధి అడ్మిషన్ల

**-పెంపే మాలక్ష్యం సర్పంచుల ఫోరం**

(సిరిసిల్ల జిల్లా/ఎల్లారెడ్డిపేట మండలం సామాజిక తెలంగాణ పత్రిక)జూన్-22

ప్రభుత్వ జూనియర్ కళాశాల అడ్మిషన్లు, అభివృద్ధికోసం మండలంలోని ప్రజాప్రతినిధులు అందరం కలిసి కృషి చేస్తామని,మౌలిక సదుపాయాలు కల్పిస్తామని,ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెరుగైన ఫలితాలు సాధిస్తున్నారనీ, కళాశాలలో విద్యార్థులు ప్రవేశం పొందాలని,ఉచిత మెరుగైన విద్య అందిస్తున్నారనీ,చక్కగా చదువుకుని కళాశాలకు,తల్లి దండ్రులకు మంచి పేరు తేవాలని, మార్కేట్ కమిటీ చైర్మన్ సబేరా బేగం అన్నారు.జూన్ 22 సోమవారం రోజున ఎల్లారెడ్డిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రజాప్రతినిధులచేత కళాశాల టాపర్సుకు సన్మాన సమావేశం జరిగింది.ఈ సమావేశానికి కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.పద్మావతి అధ్యక్షత వహించి కళాశాలలోని సమస్యలు ప్రజాప్రతినిధుల ముందుంచారు .సర్పంచుల ఫోరం అధ్యక్షులు దొమ్మాట నర్సయ్య మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాల వసతుల గురించి గ్రామ సభల్లో అవగాహన కల్పిస్తామని, లెక్చరర్లు చక్కగా బోధిస్తున్నారనీ, విద్యార్థులు ప్రభుత్వ కళాశాలలో చేరాలని,కళాశాల




అభివృద్ధికోసం అన్ని విధాలుగా సహకరిస్తామన్నారు. ఎల్లారెడ్డి పేట సర్పంచ్ ఎనగందుల నర్సయ్య మాట్లాడుతూ కళాశాల అభివృద్ధికీ తనవంతు కృషి చేస్తానని,కళాశాలలో వాష్ ఏరియా నిర్మాణం చేస్తానని ,పాడైన మోటరు స్థానంలో కొత్త బోరు మోటరు ఇస్తానన్నారు. బండలింగంపల్లి సర్పంచ్ బాల్రాజు నర్సాగౌడ్ మాట్లాడుతూ,ప్రభుత్వ విద్యను సద్వినియోగం చేసుకోవాలని, కళాశాల సమస్యల పరిష్కారంలో ముందు ఉంటాననీ, కళాశాలలో ప్రింటర్ కోసం పదిహేను వేల రూపాయలు 15000విరాళం అందించారు. అనంతరం టాపర్సని, ప్రజా ప్రతినిధులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.పద్మావతి మార్కెట్ కమిటీ చైర్మన్ సబేరా బేగం,వైఎస్ చైర్మన్ రాంరెడ్డి,సర్పంచుల ఫోరం అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, ఎల్లారెడ్డిపేట సర్పంచ్ ఎనగందుల నర్సయ్య,సర్పంచులు బాలరాజు నర్సాగౌడ్,కల్లూరి, బాపురెడ్డి ,కొండా రమేష్, మామిడి కిషన్, అందె సుభాష్, మేడిశెట్టి పద్మా బాలయ్య, డైరెక్టర్ మెండె శ్రీనివాస ్,నాయకులు షేక్ గౌస్ అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్మూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులుగా రెండవసారి ఎన్నికైన సాయిబాబా గౌడ్



ఆర్మూర్,జూన్ 22 (సామాజిక తెలంగాణ): ఆర్మూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులుగా రెండవసారి ఎన్నికైన సాయిబాబా గౌడ్ అనంతరం ఆయన సోమవారం మీడియాతో మాట్లాడుతూ తాను గతంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా చేసిన సేవలను పార్టీ నాయకత్వం గుర్తించి తనపై నమ్మకము ఉంచి రెండవసారి నన్ను కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కి, ప్రభుత్వ సలహాదారులు బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కి ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ వినయ్ రెడ్డి కి సీనియర్ నాయకులకు,కార్యకర్తలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో అమలవుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ఇంటింటికి తిరుగుతూ ప్రజల్లోకి తీసుకువెళ్తామన్నారు. కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తామన్నారు.ఈ సందర్భంగా ఆయనను పలువురు సీనియర్ నాయకులు బండారి శాల ప్రసాద్,ఫయుం బాయ్ తదితరులు శాలువా పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.

## నేడు బూతు లెవెల్ ఏజెంట్లతో మంత్రి దామోదర్ రాజనర్సింహ సమావేశం




సామాజిక తెలంగాణ టేక్మాల్ ప్రతినిధి టేక్మల్ మండల కాంగ్రెస్ నాయకులకు తెలియజేయునది ఏమనగా రేపు ఉదయం 11:00 గంటలకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశాల మేరకు టేక్మల్ మండల కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్ లు మరియు గ్రామ కాంగ్రెస్ ముఖ్య నాయకులకు ూ×= ఆన్ ఎలక్టరల్ రోల్స్ ఓటర్ల జాబితాల సవరణ అనే అంశం పైన అవగాహన కల్పించేందుకు సమావేశం ఏర్పాటు ఏర్పాటు చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏ ఐ సిసి ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ మరియు పీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ హాజరుకానున్నారు.కావున ప్రతి గ్రామ కాంగ్రెస్ బృందం, కాంగ్రెస్ పార్టీ బూత్ ఏజెంట్,లు సర్పంచులు మాజీ సర్పంచులు ,మాజీ ఎంపీటీసీలు మండల కాంగ్రెస్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు యన్ ఎస్ యు ఐ విధిగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరు.

23-06-2026ని
11:00ూవీ
లక్ష్మీ దేవి గార్డెన్స్- సంగుపేట్
నిమ్మ రమేష్
మండల కాంగ్రెస్ అధ్యక్షులు - టేక్మల్

## సీఎంఓఏఐ అధికారుల న్యాయమైన డిమాండ్లకు సింగరేణి బీసీ ఎంప్లాయీస్ అసోసియేషన్ మద్దతు



జులై సామాజిక తెలంగాణ గోదావరిఖని న్యూస్ సింగరేణి సంస్థలో పనిచేస్తున్న అధికారులకు చెల్లించవలసిన పి ఆర్ పి వెంటనే చెల్లించాలని, సి ఐ ఎల్ లో అమలుపరిచిన ప్లే అప్పుడేషన్ సింగరేణి అమలుచేయాలని అలాగే న్యాయబద్ధమైన హక్కుల పరిష్కారం కోసం కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ( సిఎంఓఏ )చేపట్టిన ఆందోళనకు సింగరేణి బీసీ ఎంప్లాయీస్ అసోసియేషన్ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. అధికారుల సమస్యల పరిష్కారం, వారి చట్టబద్ధమైన హక్కుల పరిరక్షణ కోసం జరుగుతున్న ఈ ఉద్యమం న్యాయసమ్మతమైనదని సంఘం అభిప్రాయపడింది. అధికారులు ఎదుర్కొంటున్న సమస్యలను యాజమాన్యం సానుకూలంగా పరిశీలించి, త్వరితగతిన పరిష్కరించాలని సంఘం కోరింది. ఈ సందర్భంగా సంఘం వ్యవస్థాపకులు పంజాల శ్రీనివాస్, చీఫ్ అడ్వైజర్ చిల్కా శ్రీనివాస్ వర్కింగ్ ప్రెసిడెంట్ దీటి చంద్రమౌళి, జనరల్ సెక్రటరీ వూట్ల దేవాచారి ఒక ప్రకటనలో తెలిపారు, అధికారుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం జరుగుతున్న ఆందోళనకు తమ సంఘం అన్ని విధాలా అండగా ఉంటుందని తెలిపారు. ఆందోళన విజయవంతమై అధికారులకు న్యాయం జరుగాలని ఆకాంక్షించారు.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యం






శాలిగౌరారం, జూన్ 22, (సామాజిక తెలంగాణ):- యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమైతుందని గీతాంజలి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కరస్పాండెంట్ దొంతూరి పరమేష్ అన్నారు.మండల కేంద్రంలోని గీతాంజలి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో సోమవారం నిర్వహించిన యోగా దినోత్సవంలో ఆయన మాట్లాడుతూ యోగ భారతదేశం ప్రపంచానికి అందించిన అమూల్యమైన వరమని పేర్కొన్నారు.యోగా కేవలం శారీరక ఆరోగ్యానికే కాకుండా మానసిక ప్రశాంతత,ఏకాగ్రత,ఆధ్యాత్మిక వికాసానికి కూడా ఎంతో దోహదపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రభంజన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# లక్షారంభూములు కోల్పోతున్న దళిత రైతులు కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా

**-ఎమ్మార్పీఎస్ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం**

**-దళిత రైతులకు ప్రభుత్వం అన్యాయం చేయొద్దు,**

**- మైసగళ్ళ బుచ్చేంద్ర మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సంగారెడ్డి**




ఉమ్మడి మెదక్ జిల్లా సామాజిక తెలంగాణ ప్రతినిధి:- పటాన్చెరు మండలం లగ్గారం గ్రామంలో సర్వేనెంబర్ 498 22 ఎకరాలు దళిత రైతుల అసైన్డ్ భూములు ప్రభుత్వం తీసుకోవద్దని ఈరోజు కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి నిరసన వ్యక్తం చేయడం జరిగింది అలాగే జిల్లా కలెక్టర్ గారికి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో మైసగళ్ల బుచ్చేంద్ర మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ,గత 50 సంవత్సరాలుగా దళిత రైతులు అసైన్డ్ భూముల్లో పంటలు వేసుకొని జీవనం కొనసాగిస్తున్నారు వారికి వేరే జీవనాధారం లేనందున ఇట్టి భూములను సాగు చేసుకుని జీవిస్తున్నారు, దళిత రైతుల జీవనాధారం లేకుండా ప్రభుత్వము తీసుకోవడం రైతులను నట్టేట ముంచడమే జిల్లాలో అనేక ప్రాంతాల్లో ప్రభుత్వ భూములు ఉన్నప్పటికీ దళితులనే టార్గెట్ చేసి దళితుల అసైన్డ్ భూములు లాక్కోవడము దళితులపైన ప్రభుత్వానికి వివక్షత ఉందా అని మేము ప్రశ్నిస్తున్నాం

దళితుల అసైన్డ్ భూములకు రక్షణ కల్పించాల్సిన ప్రభుత్వమే దళితుల భూములు లాక్కోవడం ఎంతవరకు సమంజసం అని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాం,

ఇప్పటికైనా ప్రభుత్వం దళితుల పక్షాన న్యాయం చేయాలని వారికి పట్టా పాస్ బుక్ లు ఇచ్చి నేమ్ చేయాలని ప్రభుత్వాన్ని అధికారులను విజ్ఞప్తి చేస్తున్నాం,

ఈ కార్యక్రమంలో
మైసగళ్ళ బుచ్చేంద్ర మాదిగ ఎం ఆర్ పి ఎస్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు
ఫోటోల వెంకటేష్ మాదిగ ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు,
కేసారం నటరాజ్ మాదిగ ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి,
బండ రాజు మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి ,జీవన్ మాదిగ
మల్లేష్,
భూములు కోల్పోతున్న రైతులు మహిళలు పాల్గొన్నారు,

## మండల టాపర్లకు ఘన సన్మానం నగదు పారితోషకాలు అందజేసిన విద్యాప్రదాత శేషంపల్లి నర్సింహులు

**-విద్యా ప్రదాత శేషంపల్లి నర్సింహులు,మండల విద్యాశాఖ అధికారి సురేష్,మండల టాపర్ల ను భారీగా ఊరేగించిన విద్యార్థులు**




జోగులాంబ గద్వాల జిల్లా (సామాజిక తెలంగాణ దినపత్రిక ) జూన్ 22 : పదవ తరగతి ఫలితాలలో మల్దకల్ మండల స్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు సోమవారం స్థానిక పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ప్రముఖ విద్యాప్రదాత, సీడ్ ఆర్గనైజర్ శేషంపల్లి నరసింహులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరై, టాపర్లకు నగదు పురస్కారాలను అందజేశారు. గత పది సంవత్సరాలుగా ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహిస్తున్న శేషంపల్లి నరసింహులు, ఈ విద్యాసంవత్సరానికి గాను తెలుగు మరియు ఇంగ్లీష్ మీడియం విద్యార్థులకు విడివిడిగా నగదు పారితోషకాలను ప్రకటించారు. ఈ సందర్భంగా ఎస్ఐ చేతుల మీదుగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రథమ బహుమతిగా రూ. 10,000, ద్వితీయ బహుమతిగా రూ. 8,000, మరియు



తృతీయ బహుమతిగా రూ. 5,000 చొప్పున నగదు పురస్కారాలను, ప్రశంసా పత్రాలను పంపిణీ చేశారు. అనంతరం టాపర్లను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మరియు ఎం. ఇ. ఒ సంయుక్తంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులు పదవ తరగతి ఫలితాలలో అద్భుత ప్రతిభ కనబరచడం అభినందనీ యమన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను ప్రోత్సహించడానికి గత పదేళ్లుగా తన సొంత నిధులతో నగదు బహుమతులు అందిస్తున్న విద్యాప్రదాత శేషంపల్లి నరసింహులు సేవలను ఆయన కొనియాడారు. విద్యార్థులు ఇదే పట్టుదలతో ఉన్నత చదువులు చదివి, తల్లిదండ్రులకు, మండలానికి మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానిక ప్రముఖులు మరియు విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మొండికుంట కాల్వ స్థలంలో జరుగుతున్న అక్రమ కట్టడాలను ఆపాలని అడిషనల్ కలెక్టర్ కు వినతి



సామాజిక తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మున్సిపాలిటీ న్యూస్, జూన్ 22. చౌటుప్పల్ నుండి నాగారం(వలిగొండ) రోడ్డులోని సర్వే నెంబర్ 175 ← 176 లో ప్రవహిస్తున్న మొండికుంట కాలువ ఆక్రమణ గురించి ఈరోజు చౌటుప్పల్ మున్సిపాలిటీ కి చెందిన బీజేపీ కౌన్సిలర్ లు బుద్ద సురేష్ మరియు జిల్లా కార్యదర్శి ఆలే చిరంజీవి, మున్సిపాలిటీ ఉపాధ్యక్షులు వంగాల రమాకాంత్ గౌడ్ లు యాదాద్రి భువనగిరి కలెక్టరేట్ లో అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) గారిని కలిసి చౌటుప్పల్ - నాగారం ( వలిగొండ) రోడ్ లో సర్వే నంబర్ 175 ← 176 లోని మొండికుంట కాలువ స్థలం లో జరుగుతున్న అక్రమ కట్టడాల పై పిర్యాదు పత్రం ఇవ్వడం జరిగింది. ఈ అక్రమణ గురించి అడిషనల్ కలెక్టర్ గారికి గారికి ఇచ్చిన వినతి పత్రం లో... గత 2020 సంవత్సరంలో మొండికుంట కాలువ స్థలం ఆక్రమణ గురించి అప్పటి కమిషనర్ రామ్ దుర్గా రెడ్డి గారు మరియు కలెక్టర్ గార్లకు విన్నపించగా వారు 100 మీటర్ ల పొడవుతో కల్వర్టు నిర్మాణం మరియు 100 టవవ్ ల వెడల్పు తో మొండికుంట కాలువ నిర్మాణం జరుగుతుంది అని చెప్పి మొండికుంట కాలువ స్థలం ను ఆక్రమించి నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాన్ని కూల్చివేయడం జరిగింది. కానీ అదే చోట ఇప్పుడు మళ్లీ కనీసం 20 మీటర్ ల పొడవు కూడా లేకుండా కల్వర్టు ను పునర్నిర్మానం చేయడం జరుగుతుంది. మరియు చౌటుప్పల్ పట్టణ 80% కు పైగా మురుగునీరు మరియు వర్షపు నీరు వలిగొండ రోడ్ లోని మొండికుంట కాలువ గుండా ప్రవహిస్తుంది కనుక భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా 100 మీటర్ల పొడవుతో కల్వర్టు పూర్వపు యధాస్థితి ఉండేలా నిర్మాణం చేపట్టాలని కోరడం జరిగింది. అలాగే 175 ← 176 సర్వే నెంబర్ల భూమిలో పరిమితి ని మించి జరిగిన అక్రమ రిజిస్ట్రేషన్ లను రద్దు చేసి అక్కడ జరిగిన అక్రమ నిర్మాణాలను కూల్చి వేయాలని అలాగే సర్వే నిర్వహించి సరిహద్దుల ను గుర్తించాలని కోరడం జరిగింది.

# కాంగ్రెస్ పాలనతో ప్రజలకు అవస్థలు

**-కాంగ్రెస్420 హామీలు 6 గ్యారంటీలతో ప్రజలకు మాయ మాటలు చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది**

**-ఎమ్మెల్యే వనపర్తి నిఅభివృద్ధి చేసి చూపించాలి**

**-బీ.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్**




**గోపాల్ పేట్ సామాజిక తెలంగాణ జూన్ (22):** కాంగ్రెస్ అసమర్థత పాలనతో రాష్ట్రం లో అన్ని వర్గాల ప్రజలు అవస్థలు పడుతున్నారని బీ.ఆర్.ఎస్ పార్టీ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ వైఫల్యాలపై సోమవారం ఆయన మండల కేంద్రంలోని బీ.ఆర్.ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులతో కలిసి విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. దేశంలోనే అన్న పూర్ణగా ఎదిగిన తెలంగాణ రాష్ట్రాన్ని, కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చాక అధోగతి పాలు చేసిందని, రైతులకు కావలసిన విత్తనాలు, ఎరువులు సకాలంలో అందజేయక పోవడంతో ప్రతి సారి రైతులు విత్తనాలు, ఎరువుల కోసం కార్యాలయాల దగ్గర రైతులు ధర్నాలు చేసే పరిస్థితులు దాపరించాయన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ 420 హామీలు, 6 గ్యారంటీలతో ప్రజలను నమ్మించి, అమలు కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక రైతు భరోసా ఎగవేత, రుణమాఫీ పూర్తి స్థాయిలో చేయక పోవడం, రైతులు పండించిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నెలల తరబడి ఉంచుతూ..తాలు, తరుగు పేరుతో రైతులను నానా ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. రైతుల పొట్ట గొట్టి తరుగు తీసే వడ్లలో ఎమ్మెల్యే, ఎం.పి. మంత్రుల వాటా ఎంతోరైతులకు చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీ రెండున్నర సంవత్సరాల్లో రైతుల ఉసురు పోసుకుంటుందన్నారు . ప్రజలు కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ధాన్యం కొనుగోలు చేయడం చేతగాని కాంగ్రెస్ సర్కార్, ప్రభుత్వం సూచించిన సన్నాలను మాత్రమే సాగు చేయడం ద్వారా రైతులకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. పాలమూరు బిడ్డను అని చెప్పుకుంటున్న రేవంత్ రెడ్డి 10 శాతం మిగిలి పోయిన పాలమూరు – రంగారెడ్డి ప్రాజెక్ట్ పనులు ఎందుకు పూర్తి చేయడం లేదని ప్రశ్నించారు. కేసీఆర్ సర్కార్‌లో 45 లక్షల ఎకరాలకు సాగునీరు అందించిన ముందు చూపుతో కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మించబడింది. ఎమ్మెల్యే మేఘారెడ్డి సోషల్ మీడియాను వేదికగా చేసుకుంటూ..బీఆర్ఎస్ పై అసత్యపు ప్రచారాలు, కేసీఆర్ చేసిన అభివృద్ధిలో కాంగ్రెస్ సర్కార్ 10 శాతం చేసి చూపించాలని ప్రభుత్వానికి సవాల్ చేశారు. వనపర్తి నియోజక వర్గంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి చేసిన అభివృద్దే తప్పా, కాంగ్రెస్ చేసిన అభివృద్ధి ఏమీ లేదు. నీళ్లు, నిధులు, నియామకాలు అనే నినాదంతో కే.సీ.ఆర్ గ్రామ గ్రామాన తిగిరి ప్రజలను చైతన్యపరిచి, ఆంధ్ర కుట్రలను ఎప్పటి కప్పుడు తిప్పికొడుతూ.. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని, తెలంగాణ బిఆర్ఎస్ ప్రభుత్వంలో వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేశామన్నారు. బిఆర్ఎస్ పార్టీ ప్రజలు, రైతుల కోసం ఉద్యమిస్తామన్నారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కేశవులు నాయక్, మాజీ వైస్ ఎంపీపీ చంద్రశేఖర్, పార్టీ మండల నాయకులు అడ్డాకుల తిరుపతి యాదవ్, మన్యం నాయక్, గుండ్రాతి రాజేష్ గౌడ్, జహంగీర్, గోపాల్, వెంకన్న, వెంకటేష్, తదితరులు ఉన్నారు

# జర్నలిస్ట్ పై దాడి చేయడం అమానుషం

**- నిందితులను వెంటనే అరెస్ట్ చెయ్యాలి**

**-టియూడబ్ల్యూజే - ఐజేయు జిల్లా అధ్యక్షులు శంకర్ దయాల్ చారి**






**ఉమ్మడి మెదక్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సామాజిక తెలంగాణ ప్రతినిధి :-** ప్రభుత్వ స్థలంలో అక్రమంగా ఏర్పాటు చేసిన షాపులకు గ్రామ పంచాయతీ నోటీసులు జారీ చేసిన వార్త రాసిన మన తెలంగాణ నార్సింగి విలేకరి రాఘవేంద్రపై సోమవారం నాడు జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షులు శంకర్ చారి పేర్కొన్నారు. ఈ విషయమై సోమవారం నార్సింగి పోలీస్ స్టేషన్ లో యూనియన్ నాయకులతో కలిసి పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పత్రికా స్వేచ్ఛను హరిస్తూ నిజాలు నిగ్గు తేల్చిన జర్నలిస్టులపై దాడులు చేయడం హేఎమైన చర్య అన్నారు. దాడికి పాల్పడిన వ్యక్తులపై పోలీసులు వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో మంగళవారం నాడు జిల్లా వ్యాప్తంగా ప్రతి మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్, తహసిల్దార్ కార్యాలయాల్లో యూనియన్ తరపున ఫిర్యాదులు చేయాలని పిలుపునిచ్చారు. పోలీసులు కాలయాపన చేసి నిందితులను అరెస్టు చేయడంలో జాప్యం చేస్తే జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేస్తామని తెలిపారు. వెంట రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డిజి శ్రీనివాస్ శర్మ, ఐజేయూ సభ్యులు కే. శ్రీనివాస్ మిన్పూర్, జిల్లా నాయకులు సత్యనారాయణ, మల్లేశం, రమేష్ గౌడ్, బైరవరెడ్డి, యాదగిరి, మన తెలంగాణ జిల్లా ప్రతినిధి ఎస్. నర్సింహా చారి,అరుణ్, అనిల్,సలీం, రాచర్ల నరేందర్ తదితరులు ఉన్నారు

# భారతీయ జనతా పార్టీ ఎండోమెంట్ సెల్ ధార్మిక తెలంగాణ







**సామాజిక తెలంగాణ జూన్ 22 ఎస్ టెన్ డివిజన్ ప్రతినిధి సిరందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ**
భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర ఎండోమెంట్ సెల్ (ధార్మిక) జాయింట్ కన్వీనర్ గా నూతనంగా నియమితులైన శ్రీమతి వనం సుజాత అభినందనలు తెలియజేస్తూ ప్రత్యేక పూజా కార్యక్రమం ఈ రోజు ఉదయం 8:00 గంటలకు దేవరకొండ పట్టణంలోని కోదండ రామాలయం నందు నిర్వహించారు.సందర్భంగా బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షులు వస్కుల సుధాకర్, సీనియర్ నాయకులు శ్రీ అయ్యప్ప దేవాలయం అధ్యక్షులు నక్క వెంకటేశ్వర్లు బిజెపి రాష్ట్ర నాయకులు లాలు నాయక్, విశ్వహిందూ పరిషత్ లింగయ్య, పోలిశెట్టి వెంకటేశ్వర్లు, నేతాల వెంకటేశ్, నేనవత్ దేవుడు, గంప సిహెచ్ నాగేంద్ర, సుమన్, మోహన్, అలివేలు, చంద్రకళ, ముత్తమ్మ, మహేష్ మరియు నాయకులు, కార్యకర్తలు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. అంతేకాకుండా భ్రమరాంబిక మల్లికార్జున దేవస్థానం మార్కెట్ యార్డ్ లో దేవస్థానం అధ్యక్షులు పానుగంటి మల్లయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, గీతా సత్సంగ సమితి అధ్యక్షులు నీల పాండవయ్య , బెజవాడ నరేందర్, కృష్ణమూర్తి అయ్యగారు మరియు బంధుమిత్రులు పాల్గొని సన్మానించారు. సీనియర్ నాయకులు నక్క వెంకటేశ్వర్లు, లాలు నాయక్ మాట్లాడుతూ దేశాన్ని మరియు పార్టీని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించడానికి పనిచేయాలని ముఖ్యంగా ఉమ్మడి నల్గొండ జిల్లాలోని శిథిలావస్థలో ఉన్న దేవాలయాల అభివృద్ధికి కృషి చేయాలని హిందూ ధర్మం అభివృద్ధి కొరకు ప్రతి ఒక్కరు ధార్మిక సెల్ ద్వారా పనిచేయాలని సందర్భంగా తెలిపారు. ప్రధానమంత్రిగా సేవలందించిన గౌరవనీయులైన శ్రీ నరేంద్ర మోదీ స్ఫూర్తితో "అమ్మ పేరుతో మొక్క" కార్యక్రమంలో భాగంగా బిజెపి తెలంగాణ ఎండోమెంట్ సెల్ రాష్ట్ర జాయింట్ కన్వీనర్ శ్రీమతి వనం సుజాత మరియు ముఖ్య నాయకులు గీత సత్సంగ సమితి సభ్యులు కలిసి దేవాలయం ప్రాంగణంలో మామిడి, రుద్రాక్ష, కొబ్బరి, మోదుగ, అంజీర, అల్లనేరేడు, ఉసిరి, మరియు వివిధ రకాల పుష్పాలకు సంబంధించిన మొక్కలు నాటారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కమిటీ సభ్యులు, శ్రేయోభిలాషులు, కార్యకర్తలు మరియు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు

# మాయ మాటలు చెప్పి అత్త మామ ఆస్తి కాజేసిన కోడలు

**-తల్లిదండ్రులకు ఆవాసం కల్పించి అన్నం పెడుతున్న కూతురు**

**-మాకు న్యాయం చేయాలంటున్న వృద్ధ దంపతులు**





**సామాజిక తెలంగాణ పత్రిక జూన్ 22** జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణానికి చెందిన ఆర్.కృష్ణమూర్తి నాగరత్నమ్మకు ఇద్దరు కుమారులు ముగ్గురు కుమార్తెలు,కిరాణా వ్యాపారం చేస్తూ జీవనం సాగించేవారు.గత కొన్ని సంవత్సరాల క్రితం ఇద్దరు కుమారులు పెద్ద కోడలు మరణించారు.పెద్ద కుమారుడికి పిల్లలు లేకపోవడంతో చిన్న కుమారుడు కోడలుకి ఇద్దరు సంతానం,చిన్న కోడలు గీత సానుకూలంగా ఉంటూ మాయమాటలు చెప్పిన అత్త మామ ఆస్తి తన కుమారుడు (మనవడు) పేరు పై రాయించుకుని అత్తమామలను బయటకు గెంటేసింది. వృద్ధ దంపతులు ఎక్కడికి వేళ్ళలో దిక్కు తోచనిస్థితిలో వాళ్ళ పెద్ద కుమార్తె దగ్గర కాలం వెళ్ళదిస్తున్నారు.ఇట్టి విషయాన్ని గతంలో జిల్లా కలెక్టర్ దగ్గగ విన్నవించుకున్నారు.అయిన న్యాయం జరగలేదని ఈరోజు 2వ సారి ప్రజావాణి లో కలెక్టర్ దగ్గర తన గోడును చెప్పుకున్నారు.ఎలాగైనా సరే మాకు జీవనభృతి కల్పించి మమ్మల్ని ఆదుకునేటట్లు చేయాలని విన్న వించుకున్నారు.

# ఎర్రజెండా ఆశయాల కోసం జీవితాంతం పోరాడిన కామ్రేడ్ చెక్క పాపయ్యకు ఘన నివాళి




**సామాజిక తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం న్యూస్, జూన్ 22**
చౌటుప్పల్ మండలం చిన్న కొండూరు గ్రామానికి చెందిన ప్రముఖ సీపీఎం నాయకుడు, ప్రజా ఉద్యమకారుడు కామ్రేడ్ చెక్క పాపయ్యకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు ఘనంగా నివాళులు అర్పించారు.చిన్నతనం నుంచే కామ్రేడ్ కందాల రంగారెడ్డి ఆధ్వర్యంలో సీపీఎం పార్టీలో చేరిన చెక్క పాపయ్య, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం, కార్మిక--కర్షక ఐక్యత కోసం నిరంతరం పోరాడుతూ ప్రజలకు ఎన్నో సేవలు అందించారు. కమ్యూనిజం సిద్ధాంతాలను విశ్వసించి, జీవితాంతం ఎర్రజెండాను భుజాన మోస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం అంకితభావంతో పనిచేశారు. సిద్ధాంతాల విషయంలో ఎప్పుడూ రాజీ పడని ఆయన, చివరి శ్వాస వరకు కమ్యూనిస్టు ఆశయాలను కాపాడేందుకు కృషి చేశారు. నేడు కామ్రేడ్ పాపయ్య భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆయన చూపిన మార్గంలో నడుస్తూ, ఆయన ఆశయాలను నెరవేర్చడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని నాయకులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "కామ్రేడ్ చెక్క పాపయ్యకు జోహార్... జోహార్... అమర్ హై... అమర్ హై..." అంటూ ఆయన సేవలను స్మరించుకున్నారు.ఎర్రజెండా ఎగిరేంత వరకు కామ్రేడ్ పాపయ్య ఆశయాలు చిరస్థాయిగా నిలిచిపోతాయని వారు పేర్కొన్నారు.సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి, ఎండి పాషా, ఎలుక రాజు యాదగిరి, ఆదిమూలం నందీశ్వర్, గరిశే నరసింహ, జక్కిడి రాంరెడ్డి, బోరం నర్సిరెడ్డి, చీమ కండ్ల శ్రీరాములు,చెరుకు అడవయ్య,తిగుళ్ల రమేష్ మరియు సిపిఎం నాయకులు పాల్గొన్నారు.

# కృష్ణ రైతు వేదికలో విత్తన మేళా



**కృష్ణ, జూన్ 22 (సామాజిక తెలంగాణ)** ఈ నెల 23 వ తేదీ నుండి 30 వ తేదీ వరకు క్రిష్ణ రైతు వేదికలో విత్తన మేళా నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి సుదర్శన్ గౌడ్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ విత్తన మేళా లో సన్న వడ్ల విత్తనాలు, పప్పు దినుసులు, నూనె గింజలు, కూరగాయల విత్తనాలు, నానో యూరియా, నానో డిఏపి అందుబాటులో ఉన్నట్టు తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## రైతులకు ధాన్యం డబ్బులు, రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమ చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది - ఇక వ్యవసాయం ముందుకు సాగేదెలా

**- చెల్పూరి రాము, సీపీఎం పార్టీ ఇల్లంతకుంట మండల కార్యదర్శి**



**సామాజిక తెలంగాణ పత్రిక ఇల్లంతకుంట, జూన్ 22:** రైతులకు ధాన్యం విక్రయించిన బకాయిలు, రైతు భరోసా నిధులను సకాలంలో వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సీపీఎం పార్టీ ఇల్లంతకుంట మండల కార్యదర్శి చెల్పూరి రాము విమర్శించారు. వ్యవసాయ సీజన్ ప్రారంభమైన సమయంలో రైతులకు అత్యవసరంగా అవసరమైన ఆర్థిక సహాయం అందకపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇప్పటికే ధాన్యం విక్రయించిన రైతులు చెల్లింపుల కోసం ఎదురుచూస్తుండగా, రైతు భరోసా నిధులు కూడా ఖాతాల్లో జమ కాకపోవడం వల్ల విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు కొనుగోలు చేయలేని పరిస్థితి ఏర్పడిందన్నారు.రైతులు అప్పులు చేసి వ్యవసాయం చేస్తున్నారని, ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయకపోతే వ్యవసాయం ముందుకు సాగేదెలా అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ధాన్యం బకాయిలు, రైతు భరోసా నిధులను వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. రైతుల సమస్యల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని విడనాడి తక్షణ చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## లింగోజిగూడెం గ్రామంలో ఘనంగా బొడ్రాయి పండుగ

**-ముఖ్యఅతిథిగా పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ మోగుదాల పావని రమేష్ గౌడ్.**





**సామాజిక తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మున్సిపాలిటీ న్యూస్, జూన్ 22** చౌటుప్పల్ మున్సిపాలిటీలోని లింగోజిగూడెం గ్రామంలో సోమవారం రోజున బొడ్రాయి పండుగ వేడుకల్లో స్థానిక కౌన్సిలర్ పల్లె లావణ్య సురేందర్ రెడ్డి తో కలిసి, చౌటుప్పల్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ గారు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మొగుదల పావని రమేష్ గౌడ్ గారు మాట్లాడుతూ... గ్రామంలో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని దుష్టశక్తులు, ప్రకృతి ప్రకోపాల నుంచి కాపాడే సర్వదేవతల స్వరూపం బొడ్రాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బి.యన్.రెడ్డి, మూడో వార్డు అధ్యక్షుడు శివారెడ్డి, కౌన్సిలర్ పాక చిరంజీవి, దేప రాజు, చింతల సాయిలు, శ్రీకాంత్, లింగస్వామి, వెంకటేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## శివంపేటలో సామూహిక అక్షరాభ్యాసాన్ని

**-ప్రారంభించిన సర్పంచ్ - రాజిపేట వెంకటేశ్వర్**




**శివ్వంపేట/సామాజిక తెలంగాణ**

శివంపేట మండల కేంద్రంలోని శివంపేట గ్రామ సర్పంచ్ రాజిపేట వెంకటేశ్వర్ మరియు పాలకవర్గం సభ్యులతో కలిసి బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాజిపేట వెంకటేశ్వర్ మాట్లాడుతూ బడి ఈడు పిల్లలందరూ ప్రభుత్వ బడిలోనే చదువుకోవాలని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందిస్తుందని గుర్తు చేశారు. ప్రవేట్ పాఠశాలలో చేర్పించి అధికఫీజీలు చెల్లించి ఆర్థికంగా నష్టపోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలకవర్గం సభ్యులు మరియు అంగన్వాడి సూపర్వైజర్ సంతోషిని, అంగన్వాడి టీచర్ నవీన, గ్రామపంచాయతీ మాజీ పాలకవర్గం సభ్యులు బాసంపల్లి పోచ గౌడ్, వంజరికొండల్, కోవూరి అంజనేయులు, పబ్బ మహేష్ గుప్తా యువజన సభ్యులు దొడ్ల అశోక్, బిసుకుంది ఆంజనేయులు మరియుగ్రామస్తులు తదితరులు అక్షరాభ్యాసం కార్యక్రమంలో పాల్గొన్నారు .

# కాలుష్యాన్ని కప్పిపుచ్చే సుందరీకరణ నాటకాలను ఆపాలి”

**-జిల్లా ప్రజావాణిలో కలెక్టర్ గారికి దోమడుగు కాలుష్య వ్యతిరేక పోరాట కమిటీ మరియు టీపీ జె.ఏ.సి సంయుక్త వినతి**




**ఉమ్మడి మెదక్ జిల్లా సామజిక తెలంగాణ ప్రతినిధి :-** ఏళ్ల తరబడి పారిశ్రామిక వ్యర్థాలతో కాలుష్యమయమైన దోమడుగు నల్లకుంట చెరువును రసాయన రహితంగా శుభ్రం చేయకుండా, కేవలం "సుందరీకరణ" పేరుతో ఆ కాలుష్యాన్ని కప్పిపుచ్చే చర్యలకు పాల్పడుతున్న హెటెరో కంపెనీ యాజమాన్యానికి స్థానిక తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్ సహకరించడం అత్యంత విచారకరమని దోమడుగు కాలుష్య వ్యతిరేక పోరాట కమిటీ మరియు తెలంగాణ పీపుల్స్ జె.ఏ.సి (TPJAC) నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం సంగారెడ్డి కలెక్టరేట్‌లో నిర్వహించిన జిల్లా ప్రజావాణి కార్యక్రమంలో నూతన కలెక్టర్ గారిని కలిసి నిరసన వ్యక్తంచేస్తూ ఒక సమగ్ర వినతిపత్రాన్ని సమర్పించారు. దీనిపై కలెక్టర్ గారు సానుకూలంగా స్పందిస్తూ, ఈ వ్యవహారాన్ని పూర్తిస్థాయిలో పరిశీలిస్తామని హామీ ఇచ్చారు.

**ఉత్తర్వులను తుంగలో తొక్కారు:**

గతంలో 2012-13లో చెరువు నీరు పింక్ రంగులోకి మారినప్పుడు, నాటి కలెక్టర్ గారి ఆదేశాల మేరకు పీసీబీ ఉత్తర్వులు జారీ చేసి, కలుషిత నీటిని కంపెనీయే సొంత ఖర్చుతో ఖాళీ చేయించేలా చర్యలు తీసుకుంది. కానీ ఆ తర్వాత ప్రతి సంవత్సరం కంపెనీ దొంగచాటుగా రసాయనాలను వదులుతూనే ఉంది. ఈ ఏడాది జనవరి 1న పీసీబీ తాజా క్లోజర్ వార్నింగ్ ఇచ్చినా యాజమాన్యం తీరు మారలేదు.

**కోర్టు పరిధిలో ఉండగానే అక్రమ పనులు:**

ఈ కాలుష్య సమస్యపై నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (NGT) సుమోటో కేసు (OA No. 239/2025) విచారణలో ఉన్నది. కోర్టు పరిధిలో నడుస్తుండగా, చెరువులోని రసాయన విషాన్ని శాస్త్రీయంగా శుద్ధి చేయకుండా, సాక్ష్యాలను నాశనం చేయడానికి కంపెనీ చేస్తున్న సుందరీకరణ పనులకు మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్ ఎలా సహకరిస్తారని నేతలు నిలదీశారు. మున్సిపల్ కమిషనర్‌కు రాతపూర్వక అభ్యంతర లేఖ ఇచ్చినప్పటికీ ఎలాంటి ఉలుకూ పలుకూ లేకుండా మౌనంగా ఉండటం వారి నిస్సహాయతను చూపుతోంది.

**జీవించే హక్కును కాపాడాలి:**

రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం ప్రతి పౌరుడికి స్వచ్ఛమైన గాలి, నీరు పొందే హక్కు ఉంది. ఈ కాలుష్యం వల్ల గ్రామంలో మహిళలకు గర్భవిచ్ఛిన్నాలు, క్యాన్సర్లు, కిడ్నీ వ్యాధులు పెరుగుతూ ప్రజల ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయి. కడుపులో విషం నింపి, ముఖానికి పౌడర్ రాసినట్లుగా చేస్తున్న ఈ సుందరీకరణ పనులను తక్షణమే నిలిపివేసి, సుప్రీంకోర్టు ప్రాశీశ్రీశ్రీబ్‌వతీ గ్రుఖఎం' సూత్రం ప్రకారం చెరువును పూర్తిస్థాయిలో రసాయన రహితంగా ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేశారు.


**హాజరైన ప్రతినిధులు:**

ఈ ప్రజావాణి కార్యక్రమంలో కాలుష్య వ్యతిరేక పోరాట కమిటీ దోమడుగు కన్వీనర్లు మంగయ్య, బాల్ రెడ్డి, కో-కన్వనర్లు సత్తిరెడ్డి, రాఘవరెడ్డి, వెంకటేష్, రాజు చారి, శ్రీనివాస్ రెడ్డి మరియు టీపీ జె.ఏ.సి జిల్లా చైర్మన్ వై. అశోక్ కుమార్, కో-కన్వీనర్లు ఆర్. లక్ష్మి, ఏ. మానస తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ గురు పీఠం ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులే

**-శ్రీ గురు పీఠం ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ జిన్నారం పెద్దగౌని శివకుమార్ గౌడ్ రమాదేవి దంపతులు ఆధ్వర్యంలో**





**శివ్వంపేట/సామాజిక తెలంగాణ**

శివంపేట మండల కేంద్రంలోని గూడూరు గ్రామంలో అనతి కాలంలోనే భర్తలతో విశేష పూజలు అందుకుంటూ, భక్తుల యొక్క కొంగు బంగారంగా .వీరాజీల్లు తూ ఇక్కడికి వచ్చే భక్తుల మనోవాంఛలు నెరవేర్చే కోనెలగా కేవలం సంవత్సర కాలంలో శ్రీ గురుపీఠం ప్రత్యేక గుర్తింపు పొందింది అనీ చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు. శివ్వంపేట మండలం గూడూరు గ్రామ శివారులో కొలువైన శ్రీ గురుఫిఠంలో శ్రీదత్తాత్రేయ పంచాయతనం గురుపరంపర పంచవటి సహిత శ్రీ షిరిడి సాయిబాబా దేవతామూర్తుల విగ్రహ, యంత్ర ప్రతిష్ట జరుపుకొని సంవత్సరం పూర్తవుతున్న సందర్భంగా, ఈ నెల 23న మంగళవారం, 24న బుధ వారం రోజులల్లో శ్రీ గురుపీఠం ప్రథమ వార్షికోత్సవ వేడుకలు కనుల పండుగగా, వైభవోపేతం వేడుకలు నిర్వహించనున్నట్లు అందుకు తగిన విధంగా ఏర్పాట్లు జరుగుతున్నాయని ప్రముఖ యజుర్వేద వేద పండి తులు, శ్రీ గురుపీఠం ట్రస్ట్ సభ్యులు శాస్త్రుల వామన శర్మ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ శ్రీ గురుఫిఠం ప్రథమ వార్షికోత్సవ వేడుకలకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. 23 మంగళవారం సవమి రోజున ఉదయం 9 గంటలకు కార్యక్రమ సంకల్పం మహా గణపతి పూజ, పుణ్యాహవాచనం, రుత్విప్యవరణం, పంచగవ్య ప్రాశన, సవగ్రహ మఖము, వాస్తు మండల ప్రతిష్ట, ప్రధాన దేవతా మండల సర్వతో భద్ర మండల స్థాపన. ఇదే రోజున మధ్యాహ్నం 3 గంటల నుండి నవగ్రహ, వాస్తు, మండల దత్తాత్రేయ సాయి బాబా మూలమంత్ర హోమము, సర్వతో భద్ర మండల హోమాలు, సాయంత్రం 6 గంటలకు ప్రదోష మహా పూజ "విశేష హారతి" 'మంత్ర పుష్పము' భక్తులకు తీర్థప్రసాద వితరణజరుగుతుందన్నారు. అదేవిధంగా ఈ నెల 24 బుధవారం దశిమి రోజున ఉదయం 8 గంటల నుండి మూల దేవతా మూర్తులకు విశేష ఫల పంచామృత అభిషేకం గంగా, గోదావరి జలాలతో విశేష వేద సూక్తములతో మహా అభిషేకం పూజ 12 గంటల 30 నిమిషాలకు హిమాలయ సంత్ పరమహంస శ్రీశ్రీశ్రీ వేదానంద సరస్వతి స్వామీజీ కరడమలములతో మహా పూర్ణాహుతి, విశేష హారతి మంత్రపుష్పం ఆతరువాత భక్తులకు తీర్ధ ప్రసాదాల వినియోగం, ఆ తదుపరి భక్తులకు అన్నదానం, అలాగే హిమాలయ సంత్ పరమహంస శ్రీశ్రీశ్రీ వేదానంద సరస్వతి స్వామీటీ 'పాదపూజ, భక్తులకు గురు సందేశం. పరమ గురువుల ఆశీస్సులు అందజేయబడతాయని గురుపీఠం ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్ రమాదేవి దంపతులు తెలియజేశారు.

# కొండమల్లేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు

**సామాజిక తెలంగాణ కొండమల్లేపల్లి మండలం జూన్ 22**



కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ గౌడ్ దేవరకొండ నియోజకవర్గం మండలాలలోని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులను సోమవారం ఎన్నిక చేశారు. కొండమల్లేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా కొండమల్లేపల్లి మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు పేరును ప్రకటించారు.ఈ సందర్భంగా కాసర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సుదీర్ఘంగా కాంగ్రెస్ పార్టీలో పని చేస్తున్న నన్ను పార్టీకి చేసిన సేవలను గుర్తించి కొండమల్లేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నియమించినందుకు సంతోషంగా ఉందన్నారు. కొండమల్లేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానన్నారు.పాత కొత్త తేడా లేకుండా అందరిని కలుపుకొని పోతూ ప్రభుత్వం చేపడుతున్న పథకాలను ప్రతి గడపకు చేర్చే బాధ్యత తీసుకుంటానన్నారు. కొండమల్లేపల్లి మండల పరిధిలోని కాంగ్రెస్ శ్రేణులు అందరూ ఏకతాటిపై ఉండి పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేద్దాం అన్నారు. నా ఎన్నికకు సహకరించిన దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్, మాజీ ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ నాయిని జమున మాధవరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ దూదిపాల వేణుధర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎంఏ సిరాజ్ ఖాన్, మాజీ అధ్యక్షులు వేమన్ రెడ్డి తో పాటు పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# యువత మత్తుకు బానిస కావద్దు

**ఎస్.ఐ సతీష్**



**నాగార్జునసాగర్,జూన్ 22 సామాజిక తెలంగాణ**

యువత మత్తు పదార్థాలకు బానిసలై మీ బంగారు భవిష్యత్తును అంధకారం లోకి నెట్టుకోవద్దు అని సాగర్ పట్టణ ఎస్ఐ సతీష్ అన్నారు. ఈనెల 26న అంతర్జాతీయ మాదక ద్రవ్య నిరోధక దినోత్సవాన్ని పురస్కరిం చుకుని సాగర్ పట్టణ ఎస్ఐ ఆధ్వర్యం లో హిల్ కాలనీలోని సెయింట్ జోసెఫ్ హైస్కూల్లో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ సతీష్ మాట్లాడుతూ మత్తు పదార్థాల వాడకం వల్ల శారీరక,మానసిక ఆరోగ్యం క్షీణించడమే కాకుండా, కుటుంబాలు రోడ్డున పడతాయని అన్నారు,విద్యార్థి దశలోనే క్రమ శిక్షణను అలవరచుకుని,ఉన్నత లక్ష్యాల వైపు అడుగులు వేయాలని ఆయన సూచించారు.సమాజం నుండి మాదకద్రవ్యాలను పూర్తిగా నిర్మూలిం చడంలో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని ఎస్సై పేర్కొన్నారు. మీ పరిసరాల్లో ఎవరైనా మాదకద్రవ్యాల విక్రయాలు లేదా వినియోగానికి పాల్పడుతున్నట్లు తెలిసినా,అనుమా నాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించండి. మీ వివరాలను గోప్యంగా ఉంచుతాం అని అన్నారు. మాదకద్రవ్య రహిత తెలంగాణ నిర్మాణంలోప్రతిఒక్కరూబాధ్యతాయుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు.ఎటువంటి అత్యవ సర సమాచారం లేదా సహాయం కోసం టోల్ ఫ్రీ నంబర్ 1908 ను సంప్రదించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్,లలిత,ఉపాధ్యాయులుపాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు .

# తల్పునూర్ గ్రామాన్ని నాగర్‌కర్నూల్‌లో విలీనం చేస్తాం

**-ఎమ్మెల్యే హామీ అమలు అవుతుంది**

**-మార్కెట్ కమిటీ చైర్మన్ ఎక్కె వెంకటేష్**



**గోపాల్ పేట్ సామాజిక తెలంగాణ జూన్ (22):**

రేవల్లి మండలంలోని

తల్పునూర్ గ్రామాన్ని వనపర్తి జిల్లా నుంచి నాగర్‌కర్నూల్ జిల్లాలో విలీనం చేయాలనే డిమాండ్‌పై సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఉమ్మడి గోపాల్‌పేట మండల మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎక్కె వెంకటేష్ కీలక వ్యాఖ్యలు చేశారు. గత బీఆర్ఎస్ పాలనలో పదేళ్ల పాటు ఉద్యమం జరిగినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని అన్నారు.ఎన్నికల సమయంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి తలుపునూరును నాగర్‌కర్నూల్ జిల్లాలో విలీనం చేస్తానని హామీ ఇచ్చారని, ఆ హామీని తప్పకుండా అమలు చేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేతో మాట్లాడి త్వరలోనే సమస్యకు పరిష్కారం తీసుకొస్తామని తెలిపారు గ్రామస్తులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, కొందరు రాజకీయ ప్రయోజనాల కోసం దీక్షలు చేపడుతున్నారని విమర్శించారు. తలుపునూరును నాగర్‌కర్నూల్ జిల్లాలో కలపడానికి తాము వ్యతిరేకం కాదని, గ్రామ ప్రజలతో కలిసి పోరాడడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ అంశంలో ఎలాంటి రాజకీయ స్వార్థం లేదని పేర్కొన్నారు.ఈ సమావేశంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి వాడల పర్వతాలు, రేవల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి సుల్తాన్ అలీ, తలుపునూరు సర్పంచ్ పావని, పార్టీ గ్రామ అధ్యక్షుడు బాలరాజు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు .

# బైక్ పై నుండి పడి వ్యక్తి మృతి



**గోపాల్‌పేట సామాజిక తెలంగాణ జూన్ (22)**

బైక్‌పై పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన తాడిపర్తి సమీపంలో చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు.. ఏదుట్ల గ్రామానికి చెందిన జిలకర శ్రీను (35) ప్రయివేటు డ్రైవర్ గా పని చేస్తున్నాడు. సోమవారం బైక్ పై వనపర్తి కి వెళుతుండగా, తాడిపర్తి సమీపంలోని గొల్లోని మిట్ట మలుపు వద్ద బైక్ అదుపు తప్పి రోడ్డు ప్రక్కన ఉన్న చెట్టుకు ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు మృతుడికి భార్య శ్రావణి, కొడుకు, కూతురు ఉన్నారు.

## పదవీ బాధ్యతలు స్వీకరించిన గ్రామపంచాయతీ కార్యదర్శి



**సామాజిక తెలంగాణ.**

చెన్నారావుపేట గ్రామపంచాయతీ నూతన కార్యదర్శిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన సట్ల సుప్రజ కి సర్పంచ్ కంది శ్వేత కృష్ణ చైతన్య రెడ్డి, ఉప సర్పంచ్ దొంతి శ్రీనివాస్. మరియు గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామ ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ, గ్రామాభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. నూతన బాధ్యతల్లో విజయవంతంగా రాణిస్తూ చెన్నారావుపేట గ్రామపంచాయతీ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు లక్క రాజు, ఎల్లా గౌడ్, రమేష్, రాధిక, భారతి, ఇల్లయ్య పాల్గొన్నారు. అలాగే గ్రామపంచాయతీ సిబ్బంది కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు .

# వావిలాల పీహెచ్‌సీపై డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో ఆకస్మిక తనిఖీ

**-సీజనల్ వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలని సూచన**





**సామాజిక తెలంగాణ పత్రిక వావిలాల 22 జూన్ 26**

జమ్మికుంట మండలంలోని వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని హుజురాబాద్ డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ ప్రభుదాస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీలో నిర్వహిస్తున్న అన్ని రికార్డులు, రిజిస్టర్లను పరిశీలించారు. అనంతరం ఫార్మసీ గదిని తనిఖీ చేసి, అవసరమైన మందులను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచాలని వైద్య సిబ్బందికి సూచించారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు ప్రణాళికలు రూపొందించి, గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించాలని ఆదేశించారు.వైద్య సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించి, పీహెచ్‌సీ లక్ష్యాలను సాధించాలని పేర్కొన్నారు. ఈ నెల 28న నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ వరుణ, డాక్టర్ శ్రవణ్ కుమార్, హెల్త్ సూపర్వైజర్ సదానందం, రజిత, కవితతో పాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రైవేటు స్కూళ్లలో అధిక ఫీజులను నియంత్రించాలి

**-కలెక్టర్ గారికి వినతి పత్రం అందించిన**

**-బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు , జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య**



**సామాజిక తెలంగాణ పత్రిక జూన్ 22**

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్లో ప్రజావాణి కార్యక్రమం యందు బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు కురువ పల్లయ్య మాట్లాడుతూ. జిల్లాలోని ప్రైవేటు స్కూల్స్ లలో వసూలు చేస్తున్న అధిక ఫీజుల దోపిడీ ని అరికట్టాలి. ప్రభుత్వం ఫీజుల నియంత్రణ చట్టంను అమలు చేయాలి ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి ప్రభుత్వం విద్యారంగం పట్ల నిర్లక్ష్యం విడనాడి విద్యార్థులకు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి.

# ప్రభుత్వ పనులకు తరలిస్తున్న ఇసుకను లేబర్ లతో తరలించండి

**-మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి**



**కృష్ణ, జూన్ 22 (సామాజిక తెలంగాణ)**

ప్రభుత్వ పనులకు తరలిస్తున్న ఇసుకను లేబర్ లకు ఉపాధి కల్పిస్తూ తరలించాలని మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి సారు గారు మాగనూర్ మండల కేంద్రం వాగు బ్రిడ్జి దగ్గర రాఘవ కన్స్ట్రక్షన్ తరలిస్తున్న ఇసుక స్థలానికి చేరుకున్నారు. వాగులో హిటాచిలను చూసి అధికారులపై మండిపడ్డారు. నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తరలిస్తుంటే ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. అభివృద్ధి పనులకు మేము వ్యతిరేకం కాదని, నిబంధనల ప్రకారం ప్రజలకు ఉపాధి కల్పిస్తూ అభివృద్ధి పనులు చేయాలన్నారు. ఇసుకను తరలించేందుకు పర్మిషన్ కలెక్టరేట్ లో రాఘవ కన్స్ట్రక్షన్ కు ఒక రేటు, మిగతా వారికి ఒక రేట్ చెబుతున్నారని అధికారుల తీరును గుర్తు చేశారు. మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి సారు గారి వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షులు ఎల్లారెడ్డి, పిఎసిహెచ్ చైర్మన్ వెంకటరెడ్డి, శివరాజ్ పాటిల్, పల్లె మారెప్ప,ఈడ్గి అశోక్, మాజీ సర్పంచ్ సిద్ధప్ప,వాస్కోటి నవీన్, అశోక్ కుమార్ గౌడ్ తో పాటు కార్యకర్తలు ఉన్నారు .

# సిద్దేశ్వరాలయంలో రుద్రాభిషేకం, కుంకుమార్చన



**జహీరాబాద్, సామాజిక తెలంగాణ ప్రతినిధి, జూన్ 22:**

జహీరాబాద్ పట్టణం అల్గోల్ రోడ్డు లోని శ్రీ సిద్దేశ్వరాలయంలో జ్యేష్ట మాసం సోమవారం సందర్భంగా స్వామి వారికి ఆలయ ప్రధాన అర్చకులు సంగయ్య స్వామి రుద్రాభిషేకం, కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. జహీరాబాద్ పట్టణం సిద్దార్థ హైస్కూల్ ప్రిన్సిపల్ కంది శేఖర్ రెడ్డి, కొత్తకాపు నవిత అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఆలయంలో ప్రతి అమావాస్య తో పాటు ప్రతి సోమవారం అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు సంగయ్య స్వామి పేర్కొన్నారు. కుంకుమార్చన కార్యక్రమం లో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్యక్రమం లో ఆలయ కమిటీ, ఆలయ కార్యనిర్వహణ అధికారి శివరుద్రప్ప, శివశక్తి సంఘం బాధ్యులు సూదాం వెంకట్, గాల్ రెడ్డి, శంకర్, ఎన్నం రఘు, మధుమాలా, అమర్ నాథ్, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు .

# యూరియా యాప్‌కు విశేష స్పందన

**-మండల వ్యవసాయ అధికారి రాజ్‌కుమార్**



**జగిత్యాల, సామాజిక తెలంగాణ జిల్లా ప్రతినిధి:**

ఇబ్రహీంపట్నం మండలంలో వ్యవసాయ శాఖ అమలు చేస్తున్న యూరియా బుకింగ్ యాప్‌కు రైతుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. రైతులకు యాప్ వినియోగంపై అవగాహన కల్పిస్తూ, యూరియాను ఆన్‌లైన్‌లో బుక్ చేసుకునే విధానం, అనంతరం ఎంపిక చేసిన డీలర్ వద్ద ఎరువును పొందే ప్రక్రియను వ్యవసాయ అధికారులు వివరించారు. రైతులు తమ మొబైల్ ఫోన్ల ద్వారా స్వయంగా యాప్‌లో నమోదు చేసుకుని యూరియా బుకింగ్ చేయడం విశేషం. యాప్ సులభంగా ఉపయోగించుకునే విధంగా ఉండటంతో రైతులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. మండల వ్యాప్తంగా ఇప్పటివరకు 2,823 మంది రైతులు 2,877 బుకింగ్‌లు నమోదు చేయగా, మొత్తం 8,758 యూరియా బస్తాలు బుక్ అయ్యాయి. వీటిలో 6,790 బస్తాలను రైతులు ఇప్పటికే కొనుగోలు చేశారు. ప్రస్తుతం మండలంలో 8,558 యూరియా బస్తాల నిల్వ అందుబాటులో ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. యూరియా పంపిణీలో పారదర్శకత, సౌలభ్యం పెంచేందుకు రూపొందించిన ఈ యాప్‌ను రైతులందరూ వినియోగించుకోవాలని మండల వ్యవసాయ అధికారి రాజ్‌కుమార్ కోరారు. రైతులు ఇంటి వద్ద నుంచే యూరియా బుక్ చేసుకునే ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు .

# దోమ మండల నూతన తహసీల్దార్ ని సన్మానించిన

**-ఎంఆర్పీఎస్ కమిటీ సభ్యులు**



సామాజిక తెలంగాణ దోమ మండలం జూన్22

దోమ మండల కేంద్రానికి నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తహసిల్దార్ రవీందర్ ని మండల ఎంఆర్పిఎస్ కమిటి సభ్యులు సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షులు ఆర్.బందయ్య మాదిగ, ఉపాధ్యక్షులు బొంపల్లి వెంకటేష్ మాదిగ, వర్కింగ్ ప్రెసిడెంట్ ఇక్కి రాములు మాదిగ, ప్రధాన కార్యదర్శి దోర్నాలపల్లి శ్రీనివాస్ మాదిగ, ప్రచార కార్యదర్శి అయినాపూర్ లక్ష్మణ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు .

# వర్షాకాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటాం

**-మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్**



సామాజిక తెలంగాణ పత్రిక జమ్మికుంట 22 జూన్

జమ్మికుంట పట్టణంలో కురిసిన వర్షాల నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల్లో నీటి నిల్వలు, వరదనీటి ప్రవాహ పరిస్థితులను మున్సిపల్ చైర్మన్ శ్రీ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ పరిశీలించారు. హౌసింగ్ బోర్డ్ కాలనీ నుంచి అంబేద్కర్ కాలనీ వరకు డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించి అధికారులకు తగిన సూచనలు చేశారు.

# వన మహోత్సవం ఘనంగా నిర్వహించారు



సామాజిక తెలంగాణ

వరంగల్ జిల్లా నెక్కొండ మండలం గుండ్రపల్లి గ్రామంలో పెద్దమ్మ తల్లి దేవాలయం వద్ద చెరువు కట్టకు ఇరువైపులా ముందు తరాలకు ఉపయోగపడానికి మర్రి రావి జువ్వి వేప కానుగ వెదురు చీమ చింత అల్ల నేరేడు 50 మొక్కలను అంతర్జాతీయ హరిత మిత్ర అవార్డు గ్రహీత వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య ఆధ్వర్యంలో తను మొక్కలను నాటి వన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు తాడిపర్తి నాగేంద్రమ్మ మాట్లాడుతూ పర్యావరణం పరిరక్షణ కొరకు పరితపిస్తూ నిరంతరం మొక్కల నాటి చెట్లను పెంచడం ఇతని సేవ ముందు తరాలకు గొప్ప వరమని సమ్మయ్య అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్లు పడిగపాటి శివ పార్వతి లాక లక్ష్మి కళ్లెం జయమ్మ కొల్లూరి ఉప్పలమ్మ నాలం భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు .

# చెన్నారావుపేట గ్రామానికి సీసీ కెమెరాల ఏర్పాటు

సామాజిక తెలంగాణ.

చెన్నారావుపేట గ్రామంలో వరుసగా చోటుచేసుకున్న దొంగతనాల నేపథ్యంలో గ్రామ ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని చెన్నారావుపేట గ్రామ సర్పంచ్ కంది శ్వేత కృష్ణ చైతన్య రెడ్డి. తన స్వంత నిధులతో రూ. 1,50,000 విలువైన సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు వచ్చారు .గ్రామంలో శాంతిభద్రతలను మరింత బలోపేతం చేయడం, దొంగతనాలు మరియు ఇతర అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడం, ప్రజల్లో భద్రతా భావన పెంపొందించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నారు. సీసీ కెమెరాల ఏర్పాటు పనులు రేపటి నుండి ప్రారంభం కానుండగా, గ్రామంలోని ప్రధాన కూడళ్లు, రహదారులు మరియు ప్రజలు అధికంగా రాకపోకలు సాగించే ప్రాంతాల్లో వీటిని ఏర్పాటు చేయనున్నారు .ఈ సీసీ కెమెరాల ద్వారా గ్రామంలో జరిగే ప్రతి కార్యకలాపంపై పర్యవేక్షణ ఉండటంతో నేరాలకు పాల్పడే వారిలో భయం



ఏర్పడి, గ్రామంలో భద్రతా వాతావరణం మరింత మెరుగుపడనుంది. అత్యవసర పరిస్థితుల్లో పోలీసులకు అవసరమైన ఆధారాలు కూడా సులభంగా అందుబాటులోకి వస్తాయి .గ్రామ ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా, ఇటీవల జరిగిన దొంగతనాలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నామని . బిసర్పంచ్ కంది శ్వేత కృష్ణచైతన్య రెడ్డి. తెలిపారు

# రవీంద్రభారతిలో ఆకట్టుకున్న కవి సమ్మేళనం

హైదరాబాద్, జూన్ 22, సామాజిక తెలంగాణ:-

తెలంగాణ ప్రజాకళ 99 రోజుల సాంస్కృతిక మహోత్సవంలో 83 వ రోజు పాల్కురికి సోమన్న మూల వేదికపై మడత భాస్కర్ నిర్వహణలో కపిల రాంకుమార్, గుడిపాటి, సామిడి జగన్ రెడ్డి, కోదాటి అరుణ, గన్నోజు ప్రసాద్, బండారు జయశ్రీ, ఇడికోజు శ్రీనివాసాచారి, తులసి వెంకట రమణాచార్యులు, ఆత్మీయ నిర్మల, పున్న అంజయ్య, బైతి దుర్గయ్య కొమ్ము వరలక్ష్మి, పగడాల నాగేందర్, పానుగంటి రాంమూర్తి, దేవినేని అరవింద రాముడు, దండమూడి శ్రీ చరణ్, యం.ఎస్.ఆర్. ప్రబోధ సుమేర్, గుడిపల్లి నిరంజన్, బుద్దారం రవి, లవణ్య సైదేశ్వర్, మల్యాల మనోహర్ రావు, దాసరి నరేందర్ రెడ్డి,మిద్దె సురేష్ తదితర కవులు తమ తమ కవితలు వినిపించారు. ఈ సందర్భంగా భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డా. ఏనుగు నర్సింహా రెడ్డి, ఐఏఎస్, సహాయ సంచాలకులు పి. నర్సింలు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డా. పి.







విజయ్ కుమార్, సలహాదారులు పల్లె నర్సింహ్మా, దినకర్ లు పాల్గొని కళాకారులను ఘనంగా సత్కరించి అభినందించారు. ప్రధాన కార్యక్రమానికి ముందు తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు జానపద, సామాజిక చైతన్య గీతాలను ఆలపించి సభకు ఉత్సాహభరితమైన వాతావరణాన్ని కల్పించారు. వారి ప్రదర్శనలు ప్రేక్షకుల నుంచి విశేష ఆదరణను పొందాయి. ఈ కార్యక్రమానికి విద్యానందాచారి, శ్రీనివాస్ రాజులు వ్యాఖ్యాతలుగా వ్యవహరించారు.

# చాకల్ పల్లి గ్రామంలో క్షేత్ర బచావో(పొలం సంరక్షణ)కార్యక్రమం

గోపాల్ పేట్ సామాజిక తెలంగాణ జూన్ (22):

గోపాలపేట మండలం లోని చాకల్ పల్లి గ్రామంలో రైతులకు అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో "క్షేత్ర బచావో" (పొలం సంరక్షణ)కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కృషి విజ్ఞాన కేంద్రం (KVK) శాస్త్రవేత్తలు డా. జి. భావని, ఆర్. అనిత, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు ఈ సందర్భంగా డా. భావని మాట్లాడుతూ రసాయన ఎరువుల అధిక వినియోగాన్ని తగ్గించి, భూసార పరీక్షల ఆధారంగా ఎరువుల వినియోగం చేయాలని రైతులకు సూచించారు. అలాగే నేల ఆరోగ్యాన్ని మెరుగుపరిచే సేంద్రీయ ఎరువులు, జీవ ఎరువుల వినియోగం, స్థిరమైన వ్యవసాయ పద్ధతులను అవలంబించాలని సూచించారు. ప్రస్తుతం నెలకొన్న ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని పంటల ఎంపిక మరియు సాగు ప్రణాళికపై రైతులకు అవగాహన కల్పించారు. ఆర్. అనిత సమీకృత వ్యవసాయ విధానం ద్వారా వ్యవసాయ ఆదాయం పెంపు, వనరుల సమర్థ వినియోగం మరియు రైతు



కుటుంబాల స్థిరమైన జీవనోపాధి సాధ్యమవుతుందని వివరించారు. మండల వ్యవసాయ అధికారి కరుణశ్రీ మాట్లాడుతూ సేంద్రీయ ఎరువులు మరియు పప్పుధాన్యాల సాగుకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు, సబ్సిడీల గురించి వివరించి రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వ్యవసాయ విస్తరణ అధికారి నాగరాజు ప్రస్తుత సీజన్‌కు అనువైన వరి వంగడాల ఎంపికపై రైతులకు సాంకేతిక సూచనలు అందించారు. గ్రామ సర్పంచ్ శేషి రెడ్డి రైతులకు రసాయన రహిత, పర్యావరణ హిత వ్యవసాయ పద్ధతులను అవలంబించి ఆరోగ్యకరమైన వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల రైతులు మరియు గ్రామ రైతులు అధిక సంఖ్యలో పాల్గొని స్థిరమైన వ్యవసాయం, పంటల నిర్వహణకు సంబంధించిన అంశాలపై అధికారులతో చర్చించారు .

# విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించండి

**-కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బడెంపల్లి నరేష్**

సామాజిక తెలంగాణ జూన్ (22):

దోమ మండల కేంద్రం నుండి బడంపల్లి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలనీ మండల పరిధిలోని మఠంపల్లి గ్రామానికి బస్సు సౌకర్యం లేనందున గ్రామ ప్రజలు పిల్లలు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వెళ్లే విద్యార్థులకు చాలా ఇబ్బంది అవుతుందనీ అంతేకాక మండలంలోని ఏ పనికి వెళ్లాలన్న ఎలాంటి ఇతర సౌకర్యాలు లేనందున తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు కావున ఉదయం 8:30కు ఒక బస్సును పంపిస్తే చుట్టుపక్కల బడంపల్లి తండా, కొండయ్య పల్లి, గంజిపల్లి తండాలకు ఉపయోగపడుతుందని ముఖ్యంగా బస్సు లేకపోవడం వలన పేద విద్యార్థులు పై చదువుల కోసం వెళ్లలేకపోతున్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఉచిత బస్సు సౌకర్యం పేద విద్యార్థులకు పొందలేక చదువుకు దూరమవుతున్నారు. కాబట్టి విద్యార్థుల కోసం బస్సు వచ్చేలాగా చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ డిపో మేనేజర్ని కలిసి వినతి పత్రాన్ని అందజేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బడేంపల్లి నరేష్

Printed published owned by P Venkataramana H No 150/2 Road no 4 Midhani colony injapur abdullapur met mandal Rangareddy dist TS 501510. printed At Kiran< printers H No 150/2 Road No 4 abdullapur met mandal Rangareddy dist Ts 501510.published from Podila Publications editor P Venkataramana RNi No Aptel/ 20011/39851 mobile no 9133399979/7330899979 email. Samajikanews10@gmail.com